నేటి నిజం
తెలుగు దినపత్రిక
website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com
హైదరాబాద్ శుక్రవారం 29-5-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:229 పేజీలు:6 వెల: రూ.1/-


**నేటి కందం-నేటికి అందం**

నాగేంద్ర శయను దయతో
యోగాసన ఛాంపియనుల యోజనను మొగిన్
యాగమువలె సాగింపగ
వేగిరముగ ప్రభుత గెజెటు విడుదల చేసెన్ !!

(యోగాసన ఛాంపియన్ షిప్ 2026 ను మన ప్రభుత్వం ఈరోజు అధికారికంగా ప్రకటించింది. దీనివలన మన ప్రాచీన యోగా గొప్ప దనం యావత్ప్రపంచానికి తెలుస్తుంది.)



-రాధశ్రీ
సెల్:9494481210

**చురక**

అకాల వర్షాలకు
అన్నదాత కన్నీళ్లు
కుళ్లే తడిసి ధాన్యం
కల్లాల్లో చేరి నీళ్లు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల
కలహ రాజకీయం
కొనుగోళ్ల తాత్సారం
కాదా గుండె గాయం



-వేల్పుల నారాయణ
9440433475

# మహాలక్ష్మి స్మార్ట్ కార్డులకు కసరత్తు

హన్మకొండ, మే 28:ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వ ప్రత్యేకంగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డుల జారీ చేయనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఆర్టీసీలో విద్యార్థులకు రాయితీ, ఉద్యోగులకు, ఇతరులకు నెలవారీగా సీజన్ పాస్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే తరహాలో మహాలక్ష్మిలకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక నుంచి ఆధార్ కార్డుకు బదులు స్మార్ట్ కార్డు చూపించాల్సి ఉంటుంది.

**జూన్ 2 నుంచి జారీ**

స్మార్ట్ కార్డులు వచ్చే నెల 2వ తేదీ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ సన్నాహక సమావేశం లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎం.డి.నాగిరెడ్డి ఈ విషయమై సమీక్షించారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధుల కేటాయింపు ప్రతిపాదలను ఆర్థిక శాఖ మంత్రికి ఎం.డి. నాగిరెడ్డి వివరించడం తోపాటు స్మార్ట్ కార్డుల జారీకి సంబంధించిన వ్యయం గురించి వివరించారు. ఇందుకు ఆమోదం తెలుపడంతో తొలుత జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని, సాంకేతిక సమస్యలు పరిష్కరించుకొని జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కసరత్తు జరుగుతోంది. స్మార్ట్ కార్డుకు సంబంధించిన విధివిధానాలు ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని అధికారులకు ఇంకా అందలేదు. త్వరలో సమాచారం అందే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.

**ఏటీఎం తరహాలో కార్డు**

ఏటీఎం తరహాలో చిప్‌తో కూడిన స్మార్ట్ కార్డు జారీ చేస్తారు. ముందుగా ఆధార్ కార్డు, ఒక ఫొటో సేకరించి మహాలక్ష్ముల ప్రాథమిక సమాచారం చిప్‌తో అనుసంధానిస్తారు. ఈ స్మార్ట్ కార్డులో లబ్ధిదారుడి పూర్తి వివరాలు, ఫొటో, క్యూఆర్ కోడ్ ఉంటాయి. తర్వాత వారి పేర్లతో కార్డు జారీ చేస్తారు. అమల్లోకి వచ్చాక స్మార్ట్‌కార్డు చూపకుంటే ఉచిత ప్రయాణానికి అనుమతి వ్వరు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల పరిధిలో నెలకు సగటున 1.12కోట్ల మంది, ఏడాదికి 13.33 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.

**దుర్వినియోగానికి చెక్**

ఇతర రాష్ట్రాల వారు నకిలీ ఆధార్ కార్డులతో ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. బతుకు తెరువు కోసం పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి వలస వచ్చిన వేలాది మహిళా కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, నకిలీ ఆధార్ కార్డుల సాయంతో బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీకి పెద్ద మొత్తంలో ఆదాయానికి గండి పడుతోంది. ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. కార్డుల జారీ దరఖాస్తు చేసుకునే విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవడానికి, సమీప కార్డుల జారీ కేంద్రాన్ని కనుగొనడానికి టీఆర్ఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని త్వరలో పొందుపరుస్తారు. కార్డులు అందే వరకు ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు.

# అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రం



న్యూఢిల్లీ, మే 28: అమెరికా-ఇరాన్ దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా-ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ స్థావరాలపై అమెరికా దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ ప్రతిదాడులు చేసింది. క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టింది.

హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్' దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదేపదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

అమెరికా తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. కానీ అది ఎక్కడి స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్‌లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు వెల్లడించాయి.

# జూన్ 6 వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతాయి: మంత్రి వివేక్

మంచిర్యాల, మే 28 : తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు.

**హమాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో ఆలస్యం..**

పెద్దపల్లిలో మూడు గోడౌన్స్ అలాట్‌మెంట్ చేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. హమాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. సింగరేణి నుంచి 40 లారీలు, మైనింగ్ శాఖ నుంచి 40 లారీలను కేటాయించామని అన్నారు. మొత్తం 80 లారీలతో త్వరలోనే రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొని మిల్లులకు తరలిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

**ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర: మంత్రి అడ్లూరి**

ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు.

బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు.

# రైతన్నల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం: మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా, మే 28 : సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. ఈరోజు (గురువారం) కడెం మండలంలో 'రైతు గోస- బీజేపీ భరోసా యాత్ర' నిర్వహించారు. పెద్దూర్‌తండాలో వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు పైడి రాకేశ్ రెడ్డి, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, రామారావు పటేల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పంటలను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. 80శాతం ధాన్యం కొనుగోలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోడ్లపై, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు కనపడట్లేదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పటికైనా ధాన్యం తరలింపు పనులను వేగవంతం చేయాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**40శాతం ధాన్యం కూడా కొనలేదు..**

పంటలు పండించడం ఒక ఎత్తయితే... ఆ పంటలను అమ్ముకోవడం మరో టాస్క్‌గా మారిందని అన్నారు. నెలరోజులైనా 40శాతం ధాన్యం కూడా కొనలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పారు. వర్షం భయంతో పంట కల్లాల వద్ద రైతులు పడికాపులు కాస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయినా ఏ మంత్రి కూడా ఎందుకు సందర్శించ లేదని ప్రశ్నించారు. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సైతం ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. తడిసిన ధాన్యాన్ని సైతం ఎలాంటి తరుగు, కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ, మే 28:బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగనిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఇదని వ్యాఖ్యానించారు. నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. బక్రీద్ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని... ఇది మానవాళికి ఒక గొప్ప జీవన సందేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'భారత్ జోడో' యాత్ర చేపట్టారని ప్రస్తావించారు.

అన్నివర్గాలు, అన్నిమతాల ప్రజలు సమానమేనని, అందరు కలిసి మెలిసి ఉండాలనే గొప్ప సందేశంతో 'భారత్ జోడో' యాత్ర చేశారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించడంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు.

కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అనడానికి ఇది ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. నల్గొండలో మతసామరస్యానికి, గంగా - జమునా - తెహజీబ్‌కు నిలువెత్తు సాక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో నిర్మాణ పనులను పరిశీలించిన తెలంగాణ మంత్రులు

హైదరాబాద్, మే 28: ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం) ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సీడీఏ కార్యాలయ నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం శ్రీధర్ బాబు, పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు.

ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# హోర్ముజ్‌లో వాణిజ్యానికి భద్రత అత్యవసరం: అజిత్ డోభాల్

న్యూఢిల్లీ, మే 28: హోర్ముజ్ జలసంధిలో వాణిజ్యానికి భద్రత కల్పించడం అత్యవసరమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ గురువారం పేర్కొన్నారు. హోర్ముజ్‌తో పాటు ఎర్ర సముద్రంలో కూడా వాణిజ్యానికి ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని అన్నారు. మాస్కోలో (రష్యా) జరుగుతున్న ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో డోభాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ద్వంద్వ వైఖరి ఉండకూడదని కూడా అజిత్ డోభాల్ స్పష్టం చేశారు. ఈ విషయంలో దేశాలు తమ చర్యలను సమీక్షించుకోవాలని చెప్పారు.

రెండో ప్రపంచయుద్ధం తరువాత ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సంస్థలు, వ్యవస్థల్లో సంస్కరణలు అవసరమని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న భద్రతాపరమైన సవాళ్లను అధిగమించేలా ప్రభావశీలంగా మారాలని కోరారు. గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ సంస్థల్లో మరింత ప్రాతినిధ్యం పెరగాలని కూడా చెప్పారు.

రష్యన్ ఫెడరేషన్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగూ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటైంది. బహు ధ్రువ ప్రపంచంలో అంతర్జాతీయ భద్రతా సవాళ్లు అనే అంశంపై ఈ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా డోభాల్, షోయిగూ గురు, శుక్రవారాల్లో ద్వైపాక్షి సమావేశాల్లో కూడా పాల్గొంటారు.

# విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ, మే 28:విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సిబ్బందికి సూచించారు. గురువారం నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, క్రైమ్ ప్రాపర్టీలు, సీజ్ చేసిన వాహనాలు, సీసీ కెమెరా పనితీరు, కోర్టు సంబంధిత రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్రామ స్థాయి సమాచార వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. దొంగతనాలు, ఆస్తి నేరాల నివారణకు రాత్రి, పగలు పటిష్ట గస్తీ నిర్వహించాలని, ముఖ్యంగా హైవేలు, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తరచుగా తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదాబాబు ఉన్నారు.

# కేరళంలో ఈడీ బృందంపై దాడి కేసు.. 8 మంది అరెస్టు

న్యూ ఢిల్లీ, మే 28:కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంలో ఈడీ రెయిడ్స్ సందర్భంగా అధికారులపై దాడికి యత్నించిన 8 మందిని అరెస్టు చేశామని రాష్ట్ర పోలీస్ చీఫ్ ఎ. చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇతర నిందితులను ఇప్పటికే గుర్తించామని కూడా తెలిపారు. హోం మంత్రి రమేశ్ చెన్నితాలతో సమావేశం అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి ఆదేశించారని అన్నారు. బుధవారం ఈడీ రెయిడ్స్ గురించి తెలియగానే భారీ స్థాయిలో పోలీసులను పంపించామని కూడా పోలీస్ చీఫ్ తెలిపారు. 'తాము వస్తున్నట్టు ఈడీ అధికారులు ముందుగా మాకు చెప్పలేదు. కానీ ఆపరేషన్ మొదలవగానే మేము భద్రత కోసం సెక్యూరిటీని పంపించాము' అని తెలిపారు.

ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ కేరళ పోలీసులు దాదాపు 300 మందిపై కేసులు పెట్టారు.

అనుమతిలేకుండా గుమిగూడటం, ప్రభుత్వ అధికారులపై దాడి, అక్రమ నిర్బంధం, హత్యాయత్నం తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. మ్యూజియమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం, ఈడీ అధికారులపై నిందితులు కర్రలతో దాడి చేశారు. ఈ క్రమంలో ఒక అధికారి చేయికి గాయమైంది. ఈడీ వాహనం అద్దాలు పగిలిపోయాయి.

ఈ దాడిలో కారు డ్రైవర్ కూడా గాయపడ్డారు. పరిస్థితి అదుపు చేసేందుకు ప్రయత్నించిన కేరళ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులను కూడా నిరసనకారులు టార్గెట్ చేశారు.

నిరసన కారుల వల్ల దాదాపు రూ.3 లక్షల మేర నష్టం జరిగినట్టు తెలుస్తోంది. సీఎంఆర్ఎల్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మాజీ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబసభ్యుల ఇళ్లల్లో ఈడీ బుధవారం ఈ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఎల్బీనగర్‌లో ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరికి తీవ్రగాయాలు



హైదరాబాద్, మే 28:హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్బీనగర్‌లో రోడ్డుపక్కన ఆగివున్న లారీని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లాకు చెందిన ధరావవత్ అశోక్ కారు నడుపుతుండగా అతనితో పాటుకారులో సరూర్ నగర్‌కు చెందిన బొర్రా మధు ఉన్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్ర లేఅవుట్ సమీపంలో రోడ్డుపక్కన నిలిపివున్న లారీనీ గమనించని అశోక్ నేరుగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. అశోక్, మధు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను కామినేని ఆస్పత్రికి తరలించారు.

# హిమాలయాల పర్యావరణ పవిత్రతను కాపాడుకుందాం !

## (29 మే "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం" సందర్భంగా)

1953, 29 మే రోజున న్యూజిలాండ్‌కు చెందిన సర్ ఎడ్మండ్ హిల్లరీతో పాటు నేపాల్‌కు చెందిన టెన్సింగ్ నార్గే తొలిసారి మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించిన శుభ సందర్భానికి జ్ఞాపకంగా ప్రతి ఏటా 29 మే రోజున ట్రెక్కర్లు, క్లైంబర్స్, పర్వతారోహకులు, సాహస ప్రియుల సమూహాలు "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ ఎవరెస్ట్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మానవ సాహస క్రీడాస్ఫూర్తి, సహనం, ధైర్యసాహసాలకు ప్రతీకగా ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాగ్రాన్ని ముద్దాడడానికి, ఆ శిఖరాన్ని జయించడానికి చూపిన అకుంఠిత సంకల్పానికి నివాళులు అర్పించడం కూడా జరుగుతున్నది. ఎత్తైన పర్వత శిఖరంగా మానవ ఊహలను ఉత్తేజపరుస్తున్నది. అన్వేషణ తపనకు ఆజ్యం పోస్తున్నది. సాహస స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తున్నది. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "సుస్థిర భవిష్యత్తుకు హిమాలయ ప్రాంత ఆరోగ్య ఆవిష్కరణ" అనబడే అమశాన్ని తీసుతున్నారు.

### ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలుస్తున్న హిల్లరీ, టెన్సింగ్ ద్వయం :

1856లో భారత సర్వే విభాగం దీని ఎత్తును నిర్ధారించింది. భారత మాజీ సర్వేయర్ జనరల్ అయిన సర్ జార్జ్ ఎవరెస్టు గౌరవార్థం 1965లో ఈ శిఖరానికి మౌంట్ ఎవరెస్ట్ అని నా కరణం చేశారు. 8,848 మీటర్లు లేదా 29,029 అడుగుల ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడానికి చైనా వైపు నుంచి అనేకులు విఫలయత్నాలు చేశారు. చివరికి నేపాల్ వైపు నుంచి ఎడ్మండ్, టెన్సింగ్ ద్వయం ప్రయత్నించి ఎవరెస్ట్ శిఖరాగ్రాన్ని ఆలింగనం చేసుకున్న విజేతలుగా పర్వతారోహణ చరిత్రలో నిలిచిపోయారు.

సర్ ఎడ్మండ్ హిల్లరీ మరణానంతరం 2008లో నేపాల్ ప్రభుత్వం 29 మే రోజు "అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం" జరుపుకోవాలని నిర్ణయం తీసుకొని ఆచరణలో పెట్టింది. ఈ జంట విజయ గాథను ప్రేరణగా తీసుకొని లెక్కలేనంత మంది సాహసికులకు, పర్వతారోహకులకు స్ఫూర్తిగా నిలవడం నేటికీ చూస్తున్నాం టెన్సింగ్ నార్గే 09 మే 1986న తుది శ్వాస విడిచారు.

హిల్లరీ దూరదృష్టితో షెర్పా ప్రజల అవసరాలకు అనుగుణంగా హిమాలయన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పాఠశాలలు, ఆసుపత్రులు, మౌళిక సదుపాయాల కల్పన లాంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి నేపాల్ ప్రజల అపార గౌరవాన్ని పొందారు. నార్గే కృషితో భారత్‌లో హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించి ఔత్సాహిక పర్వతారోహకులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. 1978లో టెన్సింగ్ ఒక ట్రెక్కింగ్ సాధన సంస్థను కూడా ఏర్పాటు చేశారు.

టెన్సింగ్ నార్గే వారసత్వం కేవలం ఎవరెస్ట్ శిఖర అధిరోహనకు మాత్రమే పరిమితం కాకుండా నేపాలీ ప్రజలకు అత్యుత్తమ నడలేవలను అందిస్తూ మార్గదర్శకంగా నిలిచారు. ఎడ్మండ్, టెన్సింగ్ ద్వయం చూపిన తెగువ, ధైర్యసాహసాలు నేటి యువతకు ప్రేరణగా నిలవాలని, పర్వతారోహణ సాహస క్రీడలో అధిక సంఖ్యలో యువత ముందుకు రావాలని కోరుకుందాం. ఆ అపూర్వ, అసాధారణ జంటకు హృదయపూర్వక నివాళులు అర్పిద్దాం.

భూగోళ శాస్త్ర అన్వేషణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన మౌంట్ ఎవరెస్ట్ పర్వతం మహాలంగూర్ హిమల్ ఉపశ్రేణిలో నేపాల్, చైనాలోని టిబెట్ అటానమస్ ప్రాంత సరిహద్దులకు విస్తరించింది. ప్రతి ఏటా వేలాది పర్వతారోహకులను ఆకర్షిస్తున్న మౌంట్ ఎవరెస్ట్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఆకర్షణీయ గమ్యస్థానంగా సగర్వంగా, సమోన్నతంగా నిలబడి ఉన్నది.



-మధుపాళీ
9949700037

# కోల్‌కతాలోని చారిత్రాత్మక ఐఏసీఎస్ క్యాంపస్‌లో స్వదేశీ సోలార్ సెల్ ఫ్యాబ్రికేషన్ సౌకర్యాన్ని, 'రెటీనా' ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్




న్యూఢిల్లీ, మే 28:కేంద్ర శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వశాఖ, భూవిజ్ఞాన శాఖల మంత్రి (స్వతంత్ర బాధ్యత).. ప్రధాని కార్యాలయం, సిబ్బంది-ప్రజా ఫిర్యాదులు-పింఛన్లు, అణు శక్తి-అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు కోల్‌కతాలోని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్'ను (ఐఏసీఎస్) సందర్శించారు. శాస్త్ర విజ్ఞాన రంగంలో భారత్‌కు మొట్టమొదటి నోబెల్ బహుమతిని తెచ్చిపెట్టిన 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణకు సంబంధించిన పరిశోధనలను సర్ సీవీ రామన్ ఈ సంస్థలోనే చేశారు. 19, 20, 21వ శతాబ్దాల్లో పనిచేసిన భారతదేశపు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన శాస్త్రీయ సంస్థలలో ఒకటిగా నిలిచిన ఈ ఐఏసీఎస్ 150 సంవత్సరాల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశ శాస్త్రీయ చైతన్యానికి, స్వాతంత్ర్యం తర్వాత దేశ శాస్త్రీయ వృద్ధికి ఐఏసీఎస్ సంస్థ ఒక సజీవ చిహ్నంగా నిలిచిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సంస్థ శాస్త్రీయ ప్రావీణ్యం, ఆవిష్కరణలు, దేశ నిర్మాణంలో తరతరాల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లిందని ఆయన అన్నారు. 1876లో డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ స్థాపించిన ఈ సంస్థ జగదీష్ చంద్రబోస్, మేఘనాధ్ సాహా, ఎస్.ఎన్. బోస్, సర్ సీవీ రామన్ వంటి భారతదేశపు అత్యున్నత శాస్త్రీయ మేధావులకు పుట్టినిల్లుగా నిలిచింది. వలసరాజ్యాల కాలం నాటి మేధోపరమైన పునరుజ్జీవనం నుంచి నేటి 'వికసిత్ భారత్ 2047'ను నడిపిస్తున్న ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థ వరకు భారతదేశ శాస్త్రీయ గుర్తింపు పరిణామాన్ని ఐఏసీఎస్ ప్రస్థానం తెలియజేస్తోందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశపు మొట్టమొదటి అమోర్ఫస్ సిలికాన్ సోలార్ సెల్ తయారీ కోసం ఐఏసీఎస్‌లో స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన పీఈసీవీడీ (ప్లాస్మా ఎన్‌హ్యాన్స్‌డ్ కెమికల్ వేపర్ డిపోజిషన్) వ్యవస్థను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు. దీనితో పాటు సంస్థలోని కొత్త ఇంక్యుబేషన్ కేంద్రం 'రెటినా'ను (రీసెర్చ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఫర్ ట్రాన్స్‌లేషన్, ఇన్నోవేషన్ అండ్ నావిగేషన్) కూడా ఆయన ప్రారంభించారు. ఐఏసీఎస్ శాస్త్రీయ సహకారాలను, ప్రస్తుతం కొనసాగుతున్న పరిశోధనా కార్యకలాపాలను తెలియజేసే ఆ సంస్థకు చెందిన చారిత్రక రికార్డులు (ఆర్కైవ్స్), పరిశోధన ప్రదర్శన గ్యాలరీలను కూడా ఆయన సందర్శించారు.

క్యాంపస్‌లోని డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్, సర్ సీవీ రామన్, ప్రొఫెసర్ మేఘనాద్ సాహాల విగ్రహాలకు పూలమాలలు వేసి డాక్టర్ జితేంద్ర సింగ్ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఏసీఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కాలోబరన్ మైతీ, సీనియర్ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, శాస్త్రీయ రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

మహేంద్ర లాల్ సర్కార్ హాల్‌లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. స్వతంత్ర పరిశోధనల ద్వారా ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించడానికి భారతీయులు స్థాపించిన ఆసియాలోనే మొట్టమొదటి పరిశోధనా సంస్థగా దేశ శాస్త్రీయ చరిత్రలో ఐఏసీఎస్ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని అన్నారు. దేశంలో శాస్త్రీయ మౌలిక సదుపాయాలు దాదాపు శూన్యంగా ఉన్న కాలంలోనే భారతీయుల కోసం శాస్త్రీయ సామర్థ్య పెంపు, ఆధునిక శాస్త్రీయ విద్యను డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ సంకల్పించారని ఆయన గుర్తు చేశారు. ఆయన శ్రీరామకృష్ణ పరమహంసకు వ్యక్తిగత వైద్యుడిగా ఉన్నారని పేర్కొన్న కేంద్ర మంత్రి.. ఈ విధంగా శ్రీరామకృష్ణ పరమహంసకు ఈ సంస్థతో ప్రత్యేక చారిత్రక అనుబంధం ఉందని అన్నారు.

ఐఏసీఎస్‌లో 'రామన్ ఎఫెక్ట్'ను ఆవిష్కరించటం.. భారతదేశ శాస్త్రీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటని కేంద్ర మంత్రి అన్నారు. ఇది తరతరాలుగా భారతీయ శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన శాస్త్రీయ సహకారాలను అందించడాన్ని కొనసాగించిందని.. భౌతిక శాస్త్రాలు, జీవ శాస్త్రాలు, మెటీరియల్స్ సైన్స్, కంప్యూటేషనల్ సైన్స్, ఇంటర్ డిసిప్లినరీ సాంకేతికతలలో అధునాతన పరిశోధనలకు ఒక ప్రముఖ కేంద్రంగా రూపాంతరం చెందిందని ఆయన పేర్కొన్నారు.

పీఈసీవీడీ వ్యవస్థ ప్రారంభోత్సవాన్ని ప్రస్తావించిన డాక్టర్ జితేంద్ర సింగ్.. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత కింద దేశంలో ప్రస్తుతం పెరుగుతున్న శాస్త్రీయ స్వావలంబన, ఆవిష్కరణల స్ఫూర్తికి 'స్వదేశీ పరిజ్ఞానంతో అధునాతన సోలార్ సెల్ తయారీ సాంకేతికతను అభివృద్ధి చేయడం' నిదర్శనమని అన్నారు. ప్రొఫెసర్ అశోక్ కుమార్ బారువా రూపొందించిన ఈ వ్యవస్థ భారత్‌లో అమోర్ఫస్ సిలికాన్ సోలార్ సెల్ అభివృద్ధికి మార్గ దర్శకత్వం వహించిందని వివరించారు. దేశ పునరుత్పాదక ఇంధన ప్రయాణంలో ఇదొక ముఖ్యమైన అధ్యాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

రెటినా' ఇంక్యుబేషన్ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన డాక్టర్ జితేంద్ర సింగ్.. భారతదేశ శాస్త్రీయ సంస్థలు ఇప్పుడు ప్రాథమిక పరిశోధనలను వ్యవస్థాపకత, అంకుర సంస్కృతి, సామాజిక అవసరాలతో ఎక్కువగా అనుసంధానిస్తున్నాయని అన్నారు. భారతీయ శాస్త్ర విజ్ఞానం భవిష్యత్తు.. ప్రయోగశాల ఆవిష్కరణలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా, విస్తరించదగిన సాంకేతికతలుగా మార్చడంలోనే ఉందన్న విషయాన్ని ఆయన ప్రధానంగా చెప్పారు. ఇవి ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన పదార్థాలు, సుస్థిరాభివృద్ధి వంటి జాతీయ ప్రాధాన్యతలను పరిష్కరించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

క్వాంటం పదార్థాలు, నానో సాంకేతికత, కృత్రిమ మేధ, బ్యాటరీ పదార్థాలు, క్యాన్సర్ జీవశాస్త్రం, పర్యావరణ సాంకేతికతలతో సహా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఐఏసీఎస్ అందిస్తున్న సహకారాన్ని కూడా కేంద్ర మంత్రి అభినందించారు. 'డుషెన్ మస్కులర్ డిస్ట్రోఫీ' వ్యాధి చికిత్సకు సంబంధించిన పరిశోధన, విషపూరిత వ్యర్థాల నివారణ (టాక్సిక్ వేస్ట్ రిమిడిషన్), ఫోటో డిటెక్టర్లు, బయోసెన్సర్లు, సుస్థిర ఇంధన పదార్థాలు వంటి రంగాలలో ఐఏసీఎస్ శాస్త్రవేత్తలు ఇటీవల చేసిన కృషిని ఆయన ప్రస్తావించారు.

'వికసిత్ భారత్ 2047' జాతీయ దార్శనికతకు అనుగుణంగా భారతదేశ శాస్త్రీయ సంస్థలు ఒక పరివర్తనాత్మక దశలోకి ప్రవేశిస్తున్నాయని.. ఇక్కడ ఆవిష్కరణలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, అంకురాలు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రపంచంలోని అగ్రగామి విజ్ఞాన ఆర్థిక వ్యవస్థల సరసన భారత్‌ను నిలబెటుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటం, శాస్త్రీయ భాగస్వామ్యాన్ని విస్తరింపజేయాలన్న ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులు, మహిళలు, గ్రామీణ వర్గాల కోసం ఈ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను కూడా ఆయన అభినందించారు.

# "భారత ప్రాచీన విజ్ఞానం నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడ వరకు... అంతర్జాతీయ శక్తిగా అవతరిస్తున్న యోగా": కేంద్ర మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, మే 28:జూన్ 4 నుంచి 8 వరకు గుజరాత్‌లోని అహ్మదవద్ మొదటి 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్'కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ అంతర్జాతీయ పోటీని నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ ఛాంపియన్‌షిప్‌లో జరిగే 12 పోటీల్లో 75 దేశాల నుంచి 500 మందికి పైగా పాల్గొంటారని అంచనా.

ఛాంపియన్‌షిప్‌కు ముందు సభనుద్దేశించి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. "యోగాను ప్రపంచానికి అందించింది భారతదేశమే. 5,000 ఏళ్ల కిందట మన దేశం ఆవిష్కరించిన అమూల్య సంపద ఇది" అని వ్యాఖ్యానించారు.

యోగా ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. "శారీరక, మానసిక శక్తులు రెండింటినీ యోగా మనకిస్తుంది" అన్నారు. యోగా ఇప్పుడు మంచి ఆరోగ్య సాధనంగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన క్రీడగా మారిందన్నారు.

యోగాకు పెరుగుతున్న అంతర్జాతీయ ఆదరణను ప్రస్తావిస్తూ.. "ప్రపంచ దేశాలన్నీ యోగాను స్వీకరించి దాన్ని తమ జీవితంలో భాగంగా చేసుకోవడం ప్రారంభించాయి" అని డాక్టర్ మాండవీయ అన్నారు. భారత్‌లోని ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో ఈ దేశపు యోగా జ్ఞానం, సంప్రదాయం సజీవంగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

క్రమంగా విస్తరిస్తున్న యోగా ప్రభావాన్ని వివరిస్తూ... "నేడు యోగాసనాలంటే శారీరక, మానసిక శ్రేయస్సుకు సాధనాలు మాత్రమే కాదు. మెరుగైన జీవనోపాధి మార్గంగానూ, ప్రపంచ వ్యాప్తంగా భారత సాంస్కృతిక సమ్మోహన శక్తికి బలమైన ప్రతీకగానూ ఎదుగుతోంది" అని మంత్రి అన్నారు.

భారత సాంస్కృతిక శక్తిని ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు ఈ ఛాంపియన్‌షిప్ ఒక గొప్ప అవకాశమని మంత్రి అన్నారు.

అంతర్జాతీయ ఒలింపిక్ మండలి విధానపరమైన వ్యవస్థలో నమోదుతోపాటు, యోగాసనాన్ని అంతర్జాతీయ క్రీడగా గుర్తించే దిశగా సమాఖ్య ఇప్పుడు కృషి చేయాలని మంత్రి కోరారు.

2036 ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని భావిస్తున్న నేపథ్యంలో డాక్టర్ మాండవీయ ఇలా వ్యాఖ్యానించారు.. "యోగా పుట్టిన మన దేశం 2036లో ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యమిచ్చేందుకు సన్నద్ధమవుతున్న తరుణమిది.

# బక్రీద్ పండుగకు సంగారెడ్డి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## -ఈద్గాలను సందర్శించి బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి, మే 28(నేటి నిజం ప్రతినిధి) బక్రీద్ పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని అన్ని ఈద్గాలు, ప్రార్థనా స్థలాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. గురువారం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి సంగారెడ్డి పట్టణంలోని హాస్టల్ గడ్డ, నాలసాబ్ గడ్డ, ఇంద్రాకాలనీ, కల్వకుంటా ఈద్గాలను సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలను సుఖసంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఒకరి మత సంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవడం ద్వారా సమాజంలో సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక పోలీస్ పికెటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల పర్యవేక్షణను కూడా పెంచినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, షేర్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 సేవలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712 65673 9ను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్-జపాన్ సెమినార్‌తో శ్రామిక శక్తి సహకారంలో నూతనోత్తేజం

న్యూఢిల్లీ, మే 28:భారత్-జపాన్ దేశాల మధ్య శ్రామిక శక్తి సహకారంపై మే 25న టోక్యోలో సంయుక్త సెమినార్ జరిగింది. జపాన్‌లోని భారత రాయబార కార్యాలయం, ఆసియాన్ వన్ కో లిమిటెడ్ సంయుక్తంగా ఈ సెమినార్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి వందన గుర్నాని ముఖ్య అతిథిగా హాజరై, కీలక ప్రసంగం ఇచ్చారు.

భారత్, జపాన్ దేశాల మధ్య నైపుణ్యం గల కార్మిక శక్తి మార్పిడి, మానవ వనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక సహకారంపై చర్చించేందుకు జపాన్ విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రముఖులు, విద్యా సంస్థలు, శ్రామిక శక్తి రవాణా భాగస్వాములు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారత్, జపాన్ దేశాల ప్రముఖ ప్రతినిధులు హాజరయ్యారు. జపాన్ ప్రతినిధుల సభ సభ్యులైన న్యాయ శాఖ మాజీమంత్రి మిస్టర్ యమషిత, ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రి మిస్టర్ ఇనో, విద్య, సంస్కృతి, క్రీడలు, సైన్స్, టెక్నాలజీ శాఖల మంత్రి మిస్టర్ నకమురా, జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ చైర్మన్ మిస్టర్ తదాషి మేదా, జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మిస్టర్ కెంగో ఒట్సుకా, జపాన్‌లోని భారత రాయబారి శ్రీమతి నగ్మా మహ్మద్ మల్లిక్ ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.

భారత కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి ప్రసంగిస్తూ.. విశ్వసనీయ అంతర్జాతీయ కార్మిక భాగస్వామిగా భారత్ ఎదుగుతున్న తీరును ప్రముఖంగా ప్రస్తావించారు. పారదర్శక, నైతిక, విస్తరించదగిన అంతర్జాతీయ శ్రామిక శక్తి బదిలీ మార్గాలను ఏర్పరించేందుకు భారత ప్రభుత్వ నిబద్ధతను ఆమె స్పష్టం చేశారు. భారతదేశ జనాభా బలం, బలమైన నైపుణ్య వ్యవస్థ, సంస్థాగత సంస్కరణలు.. జపాన్‌తో సహా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు నైపుణ్యం గల మానవ వనరులను అందించే విశ్వసనీయ దేశంగా భారత్‌ను నిలబెడుతున్నాయని స్పష్టం చేశారు.

ఉన్నత విద్యా సంస్థలు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, అప్రెంటిస్‌షిప్ విధానాలు, డిజిటల్ నైపుణ్య వేదికలు, ఉపాధి సేవల మద్దతుతో భారత్‌లో భారీ స్థాయిలో రూపుదిద్దుకున్న వర్క్‌ఫోర్స్ ప్రిపరేషన్ ఎకోసిస్టమ్ గురించి ఆమె వివరించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇ-మైగ్రేట్ వేదిక, నేషనల్ కెరీర్ సర్వీస్ వేదిక, మోడల్ కెరీర్ సెంటర్లు, నైపుణ్యాభివృద్ధి-కార్మిక పారిశ్రామిక మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలు, విద్యా సంస్థలతో విస్తృతమైన నైపుణ్య వ్యవస్థతో సహా భారతదేశ అంతర్జాతీయ కార్మిక వలసల వ్యవస్థ గురించి ఆమె ప్రస్తావించారు.

భారత్, జపాన్ దేశాల మధ్య జపనీస్ భాషా నైపుణ్యాన్ని పెంపొందించటం, నిర్దిష్ట రంగానికి సంబంధించిన నైపుణ్యాల శిక్షణ, పరీక్షల మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల మ్యాపింగ్, వృత్తిపరమైన యోగ్యత, క్రమబద్ధమైన డిమాండ్ సమీకరణ, నైతిక నియామక పద్ధతులు, సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయాల్సిన అవసరముందని కార్యదర్శి స్పష్టం చేశారు.

జపాన్ ప్రధానమంత్రి, గౌరవ అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ, గౌహతి ఐఐటీ డైరెక్టర్ల నుంచి ప్రత్యేక సందేశాలు అందాయి. ఈ సందేశాల్లో భారత్-జపాన్ మధ్య మధ్యకాలిక, దీర్ఘకాలిక మానవ వనరుల మార్పిడికి సంబంధించి స్పష్టమైన భవిష్యత్ ప్రణాళికను వివరించారు. అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా, ప్రపంచ స్థాయి నైపుణ్యాలు గల శ్రామికులను తయారు చేయటంలో భారతదేశంలోని రాష్ట్రాలు, ఉన్నత విద్యా సంస్థలు పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు.

భారత్‌లోని నైపుణ్యం గల శ్రామిక వ్యవస్థతో క్రమబద్ధమైన భాగస్వామ్యాన్ని అన్వేషిస్తున్న ప్రముఖ జపనీస్ కంపెనీల సీనియర్ అధికారులు, మానవ వనరుల విభాగ మేనేజర్లతో సహా దాదాపు 250 మంది ప్రతినిధులు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.

తయారీ, సంరక్షణ సేవలు, నిర్మాణం, ఆటోమొబైల్ నిర్వహణ, ఆతిథ్య రంగం, వ్యవసాయం, ఐటీ, డిజిటల్ సేవలు, నూతనంగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్ ఎకానమీ వంటి రంగాల్లో భారత్-జపాన్ మధ్య సహకారానికి బలమైన అవకాశాలున్నాయని ప్రతినిధులు గుర్తించారు. పారదర్శకమైన, విస్తృతమైన ఉపాధి అవకాశాలను పెంపొందించటంలో డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వ్యవస్థల ప్రాధాన్యతను ఈ చర్చలు స్పష్టం చేశాయి.

# 'ఇన్వెస్టర్స్ సపోర్ట్' పోర్టల్‌ను ప్రారంభించిన ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం)... వ్యవస్థాగత భాగస్వాములు, పెట్టుబడిదారులకు దన్నుగా నిలవడమే లక్ష్యం

న్యూఢిల్లీ, మే 28:వివిధ వ్యూహాత్మక కార్యక్రమాలు, విధానపరమైన చర్యల ద్వారా పటిష్టమైన, విశ్వసనీయమైన, సుస్థిర సెమీకండక్టర్ వ్యవస్థను దేశంలో అభివృద్ధి చేసే దిశగా భారత ప్రభుత్వం సమన్వయంతో కృషి చేస్తోంది. సెమికాన్ ఇండియా కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 12 ఫ్యాబ్/ప్యాకేజింగ్ ప్రాజెక్ట్‌లతోపాటు 24 సెమీకండక్టర్ల డిజైన్ ప్రాజెక్టులు ఆమోదం పొందాయి.

పెట్టుబడిదారుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతోపాటు వారి ఆందోళనలను పరిష్కరించడం లక్ష్యంగా 'ఇన్వెస్టర్స్ సపోర్ట్' పేరుతో 2026 మే 26న ఒక ఆన్లైన్ పోర్టల్‌ను ఇండియా సెమీకండక్టర్ మిషన్ ప్రారంభించింది.

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్న వారికి ప్రభుత్వ పథకాలు, విధానాలు, సెమికాన్ ఇండియా కార్యక్రమం కింద ఆమోదం పొందిన ప్రాజెక్టులు, నియంత్రణ పరమైన ఆవశ్యకాలు తదితర సమాచారాన్ని అందించడం లక్ష్యంగా ఈ పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. ఈ పోర్టల్ ద్వారా పెట్టుబడిదారులు తమ ఫిర్యాదులు/ఆందోళనలను నమోదు చేసుకోవచ్చు. సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆమోదం పొందిన ప్రాజెక్టు కంపెనీలు, అంతర్జాతీయ, జాతీయ వాణిజ్య సంస్థలు/ సంఘాల నోడల్ అధికారుల సహకారంతో ఇండియా సెమీకండక్టర్ మిషన్ అధికారులు వాటిని పరిష్కరిస్తారు.

# రాజస్థాన్‌లోని బికనీర్ వద్ద సాంచు పోస్టులో మహిళల కోసం బ్యారక్‌లను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మే 28:బికనేర్‌లోని అంతర్జాతీయ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) 'సాంచు పోస్ట్' వద్ద భద్రతా సిబ్బందితో కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి శ్రీ అమిత్ షా ముచ్చటించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన బ్యారక్‌లను వీడియో అనుసంధానం ద్వారా కేంద్ర హోంమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ, కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, కార్యదర్శి (సరిహద్దు నిర్వహణ), బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి... బీఎస్ఎఫ్ ఆవిర్భావం నుంచీ సరిహద్దుల వద్ద ఉండే తీవ్రమైన ఎండ, చలి, వర్షం, దట్టమైన అడవులు, మంచు కొండలు, 45 డిగ్రీల నుంచి మైనస్ 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండే ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయకుండా మన సరిహద్దు రక్షకులు తమ కర్తవ్య నిష్ఠ, శౌర్యం, ధైర్యం, అత్యున్నత త్యాగాల స్ఫూర్తితో దేశ సరిహద్దులను రక్షించే బాధ్యతను నిర్వర్తించారని శ్రీ అమిత్ షా కొనియాడారు. 2,000 మందికి పైగా సరిహద్దు రక్షకులు చేసిన త్యాగం కేవలం బీఎస్ఎఫ్, భారత ప్రభుత్వానికి మాత్రమే కాకుండా, 140 కోట్ల మంది భారతీయులందరికీ తీర్చలేని రుణమని ఆయన అన్నారు. సరిహద్దు రక్షకులను చూసి యావద్దేశం గర్విస్తోందని కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యానించారు.

దేశానికి చెందిన ఆడబిడ్డలు ప్రతి రంగంలోనూ లింగ- సమానత్వ ప్రాతిపదికన భాగస్వామ్యం కలిగి ఉండాలనే లక్ష్యంతో వారికి సమాన అవకాశాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ అమిత్ షా తెలిపారు. సరిహద్దు భద్రతలో మహిళల పాత్ర, వారికి అవసరమైన సదుపాయాల కల్పనపైనా గత ప్రభుత్వాలు తగినంత దృష్టి సారించలేదనీ... జాతీయ భద్రతకు సేవలందించడంలో దేశపు ఆడబిడ్డలు పురుషుల కంటే రెండు అడుగులు ముందే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 2030 నాటికి, సరిహద్దు భద్రతా విధుల్లోని మహిళా సిబ్బందికి అవసరమైన అన్ని సదుపాయాలనూ కల్పిస్తామని ఆయన ప్రకటించారు. రాజస్థాన్‌లో 79 బ్యారక్‌లను మంజూరు చేశామనీ... వీటిలో సుమారు రూ.39 కోట్ల వ్యయంతో 67 బ్యారక్‌ల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని శ్రీ షా తెలియ జేశారు. వీటిలో 14 బ్యారక్‌లను ఈ రోజు ఆయన ప్రారంభించారు. బీఎస్ఎఫ్ పహారా కాస్తున్న సరిహద్దుల వెంబడి మొత్తం 356 బ్యారక్‌లను సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు కేంద్ర హోంమంత్రి తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తయితే మహిళా సిబ్బందికి విధి నిర్వహణ మరింత సౌకర్యవంతంగా మారుతుందన్నారు.

2014లో శ్రీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి దేశ భద్రతా స్వరూపంలో మౌలిక మార్పు వచ్చిందని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు. సాయుధ దళాల ఆధునీకరణ, సరిహద్దు భద్రతా దళాల ఆధునీకరణ వేగంగా సాగుతోందన్నారు. ఉగ్రవాదుల ప్రయత్నాలన్నింటికీ తగిన సమాధానం ఇవ్వాలనే విధానాన్ని భారత ప్రభుత్వం అవలంబించిందని ఆయన తెలిపారు. చొరబాటును పూర్తిగా నిరోధించడం మన బాధ్యత... చతుర్ముఖ భద్రతా గ్రిడ్ ద్వారానే దీనిని సాధించవచ్చని హోంమంత్రి అన్నారు.

'ఆపరేషన్ సింధూర్' సమయంలో బీఎస్ఎఫ్ సిబ్బంది ప్రశంసనీయ పనితీరును కనబరిచారని శ్రీ అమిత్ షా అన్నారు. బీఎస్ఎఫ్ నాయకత్వంలో జరిగిన ప్రతి ఆపరేషన్‌లోనూ వారు పూర్తి నిశ్చయంతో దృఢంగా నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు జిల్లాల్లో నివసిస్తున్న ప్రజల మనోధైర్యాన్ని నిలబెట్టడంలోనూ బీఎస్ఎఫ్ ప్రధాన పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. బీఎస్ఎఫ్ సిబ్బంది గర్వకారణమైన తమ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ అవసరమైన ప్రతిసారీ పాకిస్థాన్‌కు తగిన విధంగా సమాధానమిచ్చారని కొనియాడారు.

చరిత్రాత్మక 'సాంచు పోస్ట్'ను సందర్శించడం పట్ల కేంద్ర హోంమంత్రి హర్షం వ్యక్తం చేశారు. 1965 నాటి భారత్ -పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఈ సాంచులో 500 మందికి పైగా జనాభా ఉండేదనీ... అప్పట్లో ఆర్‌ఏసీ పోస్ట్ అక్కడికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో వెనక వైపున ఉన్న రంజిత్‌పురా గ్రామంలో ఉండేదని ఆయన తెలిపారు. పాకిస్తాన్ సాంచును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తోందన్న సమాచారం అందిన వెంటనే మూడు ఆర్‌ఏసీ యూనిట్లు, 13వ గ్రెనేడియర్స్ బెటాలియన్‌కు చెందిన వీర సైనికులు తీవ్రమైన ప్రతిదాడితో సాంచు మన సరిహద్దులో సురక్షితంగా ఉండేలా, పాకిస్తాన్ సైన్యం తోకముడిచేలా చేశారని ఆయన వివరించారు. ప్రస్తుతం బీఎస్ఎఫ్ 12వ బెటాలియన్‌లో భాగంగా ఉన్న ఆ మూడు ఆర్‌ఏసీ యూనిట్లు ప్రతియేటా ఎంతో గర్వంగా 'విజయ ఉత్సవం' జరుపుకుంటున్నాయని కేంద్ర హోంమంత్రి పేర్కొన్నారు. ఈ విజయ దినోత్సవానికి "సాంచు దివస్'' అని నామకరణం చేశారు. భారత సైనిక చరిత్రలో ఈ పోస్ట్ స్వర్ణాక్షరాలతో లిఖించి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

రాజస్థాన్ ఎడారి అంతటా విస్తరించి ఉండే ఒక లేటరల్ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని శ్రీ అమిత్ షా తెలిపారు. సుమారు 1,096 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి, 520 కిలోమీటర్ల పొడవైన ఆక్సియల్ రహదారి బీఎస్ఎఫ్ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటుగా... రవాణా అను సంధానాన్నీ మెరుగుపరుస్తాయని కేంద్ర హోంమంత్రి పేర్కొన్నారు. సరికొత్త నమూనాలో కంచె నిర్మాణ పనులూ కొనసాగుతున్నాయనీ, రాజస్థాన్‌లోని దాదాపు 180 సరిహద్దు పోస్టులకు పైప్‌లైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసే ప్రక్రియ పూర్తయిందని ఆయన తెలిపారు.

బీఎస్ఎఫ్ ఘనమైన సాంప్రదాయిక పాత్రను ఇప్పుడు కొత్త కోణంలో చూడాలని శ్రీ అమిత్ షా అన్నారు. సరిహద్దు భద్రతతో పాటుగా అక్రమ రవాణా, చొరబాట్లు, సరిహద్దు అక్రమ కార్యకలాపాలకు వ్యతిరేకంగా నిరంతర అప్రమత్తతతో బీఎస్ఎఫ్ తన సన్నద్ధతను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. కొన్ని సంవత్సరాల కిందటే భారత ప్రభుత్వం సరిహద్దు నుంచి బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు విస్తరించాలని నిర్ణయించిందని హోంమంత్రి తెలిపారు. ఈ 50 కిలోమీటర్ల జోన్‌లోని గ్రామాల్లో ఏదైనా అక్రమ నిర్మాణం జరిగితే స్థానిక ప్రభుత్వాలకు తెలియజేయడం మన బాధ్యత అని ఆయన అన్నారు. 50 కిలోమీటర్ల పరిధిలోని జనాభాలో అసహజ మార్పు పట్ల బీఎస్ఎఫ్ అప్రమత్తంగా ఉంటూ... దానికి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కేంద్ర హోంమంత్రి సూచించారు. డ్రోన్లు, ఇతర మార్గాల ద్వారా జరిగే మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాను కఠిన చర్యలతో అరికట్టడం దళం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

రాబోయే ఆరు నెలల్లో భారత ప్రభుత్వం డ్రోన్ నిరోధక వ్యవస్థల ఏర్పాటును ప్రారంభిస్తుందని కేంద్ర హోంమంత్రి తెలిపారు. డ్రోన్లు భారత గడ్డపై దిగిన తర్వాత వాటిని ఎవరు స్వీకరిస్తున్నారు... వాటి ద్వారా చేరవేసిన సామాగ్రిని ఎవరు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు వంటి విషయాలను తెలుసుకోవడం ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉండాలని శ్రీ షా పేర్కొన్నారు. వీటిని సమర్థంగా అరికట్టడానికి స్థానిక ప్రభుత్వాల అధికారులు, జిల్లా పోలీసులతో సన్నిహిత సమన్వయం అత్యవసరమనీ... దీనికి సంబంధించిన ప్రతిస్పందన ఫలితాల-ఆధారితంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సరిహద్దు గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని శ్రీ అమిత్ షా అన్నారు. బీఎస్ఎఫ్ నాయకత్వంలో వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ ద్వారా సరిహద్దు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ప్రభుత్వ సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలయ్యేలా కృషి జరగాలని ఆయన అన్నారు. సరిహద్దు గ్రామాల్లో భావి తరాలకు అవగాహన కల్పిస్తూ, వారికి సాధికారత కల్పించాలని సూచించారు. అప్పుడే బీఎస్ఎఫ్, సాయుధ బలగాలు, అప్రమత్తత గల పౌరులు కలిసి ఒక పటిష్ఠ భద్రతా వ్యవస్థను నిర్మించగలరని ఆయన అన్నారు.

సరిహద్దుల అవతల నుంచి వచ్చే అన్ని రకాల ముప్పుల పట్ల నిరంతర అప్రమత్తత అవసరమని కేంద్ర హోంమంత్రి అన్నారు. మన సరిహద్దుల్లోనే ఉండి అంతర్గత ముప్పులను సృష్టించే వారిపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలి... వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలూ తీసుకోవాలని పేర్కొన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను మరింత భద్రంగా మార్చే బాధ్యత బీఎస్ఎఫ్‌పై ఉందని శ్రీ షా అన్నారు. ఈ రెండు సరిహద్దుల వెంబడి మనం చతుర్ముఖ భద్రతా గ్రిడ్‌ను బలోపేతం చేయాలన్నారు. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవాలంటే బీఎస్ఎఫ్, సాయుధ దళాలు, సరిహద్దు ప్రాంత నివాసితులు, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందుకే దీనికి చతుర్ముఖ గ్రిడ్ అని పేరు పెట్టామన్నారు. సరిహద్దు భద్రత ఏ ఒక్కరి వ్యక్తిగత బాధ్యత కాదు... మనమంతా పంచుకోవాల్సిన సమష్టి బాధ్యత అని శ్రీ షా వ్యాఖ్యానించారు.

మొక్కలు నాటే కార్యక్రమాలకూ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు గణనీయ తోడ్పాటునందించాయని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు. గత ఐదేళ్ల కాలంలో వారు దాదాపు 7 కోట్ల 35 లక్షల మొక్కలను నాటారని ఆయన తెలిపారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల పరిస్థితుల్లో... భారీ సంఖ్యలో నాటిన ఈ వృక్షాలు భవిష్యత్తులో అత్యంత ప్రయోజనకరంగా మారుతాయని శ్రీ షా జోడించారు. కేంద్ర హోంమంత్రి స్వయంగా 'ఖేజ్రీ' మొక్కను నాటారు. ఎడారి ప్రాంతానికి ఖేజ్రీ వృక్షం. కల్పవృక్షం వంటిదని ఆయన అభివర్ణించారు.

# సహకార రంగానికి ఎన్టీఆర్ దిశానిర్దేశం చిరస్మరణీయం



విజయవాడ, మే 28: తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా, సహకార రంగానికి దిశానిర్దేశం చేసిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ నాయకులు, అధికారులు ఆయన దూరదృష్టిని కొనియాడారు.

ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ, మ్యాక్స్ చట్ట రూపకర్తగా ఎన్టీఆర్ సహకార రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. రైతులకు స్వయం ప్రతిపత్తి కల్పించి, వారి ఉత్పత్తులకు వారే ధర నిర్ణయించుకునే హక్కు కలగాలన్నది ఆయన ఆశయమని తెలిపారు.

ఆ ఆలోచనలే నేడు సహకార వ్యవస్థను దేశంలోనే ఆదర్శవంతమైన స్థాయికి తీసుకువచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ ప్రస్తుతం దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధర చెల్లిస్తున్న సహకార సంస్థగా నిలవడం ఎన్టీఆర్ విధానాల ఫలితమేనని స్పష్టం చేశారు.

పాడి రైతులకు క్రమం తప్పకుండా ధర వ్యత్యాసం చెల్లించడం, పశు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం, రైతుల ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం కృషి చేయడం సంస్థ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సహకార రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, సమితి అధికారులు, సిబ్బంది, పాడి రైతులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణను ప్రత్యేకంగా అలంకరించి స్మారక కార్యక్రమాలు నిర్వహించారు.

# 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.87 లక్షల కోట్ల చారిత్రక టర్నోవర్‌ను సాధించిన ఖాదీ , గ్రామీణ పరిశ్రమలు




న్యూఢిల్లీ, మే 28:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి, అమ్మకాలు , ఉపాధి కల్పన రంగాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. గాంధీ దర్శన్, రాజ్‌ఘాట్, న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేవీఐసీ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ విడుదల చేసిన తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఖాదీ , గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ తొలిసారిగా రూ.1.87 లక్షల కోట్ల మార్కును దాటింది.

2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.31,154 కోట్లుగా ఉన్న ఖాదీ , గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు, 2025-26 నాటికి రూ.1,87,105 కోట్లకు చేరుకుని 501 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఇదే కాలంలో ఉత్పత్తి రూ.26,109 కోట్ల నుండి రూ.1,25,296 కోట్లకు పెరిగి 380 శాతం వృద్ధిని సాధించింది. ఉపాధి కల్పనలో కూడా 56 శాతం వృద్ధి నమోదై, ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1.30 కోట్ల నుండి 2.04 కోట్లకు పెరిగింది.

ఈ విజయాలకు మహాత్మా గాంధీ ఆశయాలు, గ్రామీణ కళాకారుల కృషి , 'ఆత్మనిర్భర్ భారత్', 'వోకల్ ఫర్ లోకల్', 'లోకల్ టు గ్లోబల్' వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రధాన కారణమని మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఖాదీ ఇప్పుడు కేవలం సంప్రదాయ ఉత్పత్తి మాత్రమే కాకుండా, స్వావలంబనతో కూడిన నూతన భారతానికి ప్రతీకగా మారిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

ఖాదీ వస్త్రాల రంగంలో కూడా గణనీయమైన పురోగతి నమోదైంది. 2013-14లో రూ.811 కోట్లుగా ఉన్న ఖాదీ ఉత్పత్తి, 2025-26 నాటికి రూ.3,974 కోట్లకు చేరుకోగా, అమ్మకాలు రూ.1,081 కోట్ల నుండి రూ.7,869 కోట్లకు పెరిగి 628 శాతం వృద్ధిని సాధించాయి. గ్రామీణ పరిశ్రమల రంగం కూడా ఉత్పత్తి , అమ్మకాలలో విశేష పురోగతి సాధించింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 66,494 కొత్త యూనిట్లు స్థాపించబడి, 7.31 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. మహిళా సాధికారతలో భాగంగా, వివిధ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన వారిలో సుమారు 59 శాతం మహిళలే ఉన్నారు.

ఖాదీ కళాకారులకు చెల్లించే పారితోషికం కూడా గణనీయంగా పెరిగింది. 2013-14లో ఒక్క హాంక్‌కు రూ.4గా ఉన్న పారితోషికం ప్రస్తుతం రూ.15కు పెరిగి సుమారు 275 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# 'స్కైమ్యాప్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు వ్యూహాత్మక కొనుగోలుదారుగా ఆమోదం

న్యూఢిల్లీ, మే 28:ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ) 'ఇండియన్ మెడిసిన్స్ ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్ లిమిటెడ్' (ఐఎంపీసీఎల్)లో పెట్టుబడుల ఉపసంహరణ దిశగా 'స్కైమ్యాప్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్' వ్యూహాత్మక కొనుగోలుదారు సంస్థగా ఆమోదం పొందింది.

కేంద్ర మంత్రిమండలి ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) నియంత్రణలోని సాధికార మంత్రుల బృందంతో కూడిన ప్రత్యామ్నాయ యంత్రాంగం స్కైమాప్ సంస్థ అత్యధికంగా రూ.121,00,94,400తో ప్రతిపాదించిన బిడ్‌ను ఆమోదించింది. ఈ మేరకు 'ఐఎంపీసీఎల్' లోని 100 శాతం ఈక్విటీ వాటాలను స్కైమ్యాప్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగో చేయడంతోపాటు యాజమాన్యం కూడా ఆ సంస్థకు బదిలీ అవుతుంది.

ప్రామాణిక ఆయుర్వేద-యునాని ఔషధాల తయారీ-సరఫరా ప్రధాన లక్ష్యంగా 'ఐఎంపీసీఎల్'ను1978 జూలై 12న ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రెండు దశల బిడ్డింగ్ ద్వారా వ్యూహాత్మక కొనుగోలుదారును గుర్తించే ప్రక్రియలో భాగంగా 'ఐఎంపీసీఎల్' ఈక్విటీ వాటాల వ్యూహాత్మక ఉపసంహరణ కోసం 2017 నవంబరులో 'సీసీఈఏ' సూత్రప్రాయ ఆమోదం తెలిపింది.

ఆ ప్రక్రియను పూర్తిచేశాక లావాదేవీ నిర్వహణ దిశగా వృత్తిపరమైన సలహాదారులు (లావాదేవీ-న్యాయ-ఆస్తి విలువ నిర్ధారక సంప్రదింపు సంస్థలను) నియమించారు. పోటీదారుల నుంచి ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తూ 01.09.2023న ప్రాథమిక సమాచార ప్రకటన జారీచేశారు. దీనిపై 7 సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు దాఖలు చేశాయి. అనంతరం ఈ సంస్థలన్నిటితో జాబితా రూపొందించి అర్హతగల బిడ్డర్లతో ప్రతిపాదనల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. ఇందుకోసం 'ఎంహెచ్ఏ' నుంచి సెక్యూరిటీ అనుమతి కూడా పొందారు.

నిబంధనలు-షరతుల సహిత వాటాల కొనుగోలు ఒప్పందం సహా ప్రతిపాదనల కోసం అభ్యర్థనను, సాంకేతిక-ఆర్థిక బిడ్లను ఆహ్వానిస్తూ 01.12.2025న ప్రకటన జారీ అయింది. దీనికి నిర్దేశించిన గడువు తేదీ 20.01.2026 నాటికి పోటీదారులలోని రెండు సంస్థల నుంచి సీల్డ్ ఫైనాన్షియల్ బిడ్‌లు అందాయి. వీటిని నిర్దేశిత విధానం కింద మూల్యాంకనం చేసి, రెండింటికీ సాంకేతికంగా అర్హత ఉన్నట్లు తేల్చారు. అటుపైన పోటీదారుల ప్రతినిధుల సమక్షంలో సాంకేతిక అర్హత సాధించిన బిడ్‌లను తెరిచారు. వీటిలో మెస్సర్స్ స్కైమ్యాప్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభ ధరను మించి రూ.121,00,94,400 మేర అత్యధికంగా ప్రతిపాదించింది.

ఈ విధంగా అంతర మంత్రిత్వ బృందం, పెట్టుబడుల ఉపసంహరణపై కార్యదర్శుల కీలక సంఘం, సాధికార ప్రత్యామ్నాయ యంత్రాంగంతో కూడిన బహుళ స్థాయి సంప్రదింపుల నిర్ణయాధికార యంత్రాంగం తోడ్పాటుతో రెండు దశల బహిరంగ, పోటీ బిడ్డింగ్ ప్రక్రియ రూపంలో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ లావాదేవీని అమలు చేశారు. తదనుగుణంగా అందరికన్నా అధిక ధర ప్రతిపాదించిన పోటీదారుకు అవార్డు పత్రం (లెటర్ ఆఫ్ అవార్డ్) జారీచేశారు. ఈ లావాదేవీని వీలైనంత త్వరగా ముగింపు దశకు తేవడంలో 'డిపామ్' (డిఐపీఏఎం) కార్యదర్శి, ఆయుష్ శాఖ కార్యదర్శులకు ప్రభుత్వం అధికారమిచ్చింది.

# తొలి ఏడాది ఎంతో సంతృప్తికరం

## -రైతు భరోసా కేంద్రాలను రొయ్య భరోసా కేంద్రాలుగా మార్చాలి..

## -రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ



అమరావతి, మే 28:రాజ్యసభ సభ్యుడిగా పదవి బాధ్యతలు చేపట్టి తొలి ఏడాది పూర్తి చేసుకోవడం ఎంతో సంతృప్తికరంగా ఉందని పాక వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా భీమవరంలోని ఆయన కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కిలో మటన్ రూ.1,000 ధర పలుకుతోందని పేర్కొన్నారు. 60 కౌంట్ రొయ్యలకు రూ. 300 ధర లభిస్తే ప్రభుత్వ సబ్సిడీల అవసరం ఉండదని అన్నారు. రైతు భరోసా కేంద్రాలను రొయ్య భరోసా కేంద్రాలుగా మార్చాలని సూచించారు.

ఒక్క ఎకరం రొయ్యల చెరువు సాగుతో మంచి ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో ధాన్యం ఎగుమతుల కంటే రొయ్యల ఎగుమతులపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. ఆక్వా రంగం రాష్ట్రానికి ప్రధాన బలమని తెలిపారు.

కోళ్లు త్వరితగతిన పెరిగేందుకు ఇంజక్షన్లు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల లివర్, కిడ్నీ సమస్యలతో పాటు క్యాన్సర్ ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు. రొయ్యల్లో అధిక ప్రోటీన్ ఉంటుందని, ఈశాన్య రాష్ట్రాల్లో వాటి వినియోగం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

దేశంలో 78 శాతం ఉత్పత్తి వాటా కలిగిన ఆక్వా రంగ సమస్యలపై పార్లమెంటులో చర్చించినట్లు తెలిపారు. బీసీ సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ అంశాలను ప్రస్తావించినట్లు చెప్పారు. పరిశ్రమల కాలుష్య నియంత్రణకు సిఎస్ఆర్ నిధులను సమర్థంగా వినియోగించాలనే సూచనలు చేశానని అన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత అవసరమని, నదీ జలాల సమర్థ వినియోగంపై కూడా మాట్లాడినట్లు తెలిపారు.

కొల్లేరు రైతుల సమస్యలపై మాన్యువల్ సర్వే విధానం ద్వారా పరిష్కారం అవసరమని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, రావూరి సుధ, మీడియా కోఆర్డినేటర్ కపర్థి, కోమటి రవికుమార్, సుబ్రహ్మణ్యం, గాదిరాజు వెంకటేశ్వరరాజు, కోరాడ రామ్మూర్తి, వదిలిశెట్టి ప్రసాద్, అడబాల శివ తదితర నాయకులు పాల్గొని ఆయనను గజమాలలతో సత్కరించారు.

# మహానేత జయంతి సభలో అధికారుల నివాళి

అమరావతి, మే 28: రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశాల అనుసరణలో పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి నారదముని ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ హాల్‌లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా డీఆర్వో నారదముని మాట్లాడుతూ, తెలుగు ప్రజలు అభిమానంతో "అన్నగారు" అని పిలిచే ఎన్టీఆర్ 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే నాటకాలపై ఆసక్తి పెంచుకుని, అనంతరం సినీ రంగంలో ప్రవేశించి విశిష్టమైన గుర్తింపు సాధించారని పేర్కొన్నారు.

రాముడు, కృష్ణుడు, భీముడు, అర్జునుడు, భీష్ముడు, రావణుడు వంటి పౌరాణిక పాత్రలను అద్భుతంగా పోషించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.

రాజకీయ రంగంలో పేద ప్రజల సంక్షేమం కోసం కిలో రెండు రూపాయల బియ్యం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. జనతా వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్ చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని అన్నారు.

# పౌరులకు ఇంటర్నెట్‌ను మరింత సులభంగా, అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పీఎం వాణీ వైఫై సేవల్లో కీలక మార్పులు చేపట్టిన కేంద్రం

న్యూఢిల్లీ, మే 28:దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ప్రజలకు ఇంటర్నెట్ వాడకాన్ని మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ, 'పీఎం-వాణి' (ప్రధానమంత్రి వైఫై యాక్సెస్ నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్) వ్యవస్థ ద్వారా వినియోగదా రులకు ఉపయోగపడేలా పలు కీలకమైన మార్పులను ప్రవేశపెట్టింది.

ఈ సంస్కరణలను 22 మే 2026 నాటి సర్క్యులర్ నంబర్లు 1/పీఎం-వాణి/2026, 2/పీఎం-వాణి/2026 ద్వారా టెలికమ్యూనికేషన్ల శాఖ ప్రవేశపెట్టింది.

పీఎం వాణి వ్యవస్థతో ముడిపడి ఉన్న భాగస్వాములందరూ ఈ సవరించిన మార్గదర్శ కాలను, సర్క్యులర్ జారీ చేసిన తేదీ నుంచి ఎనిమిది వారాల లోపు అమలు చేయాలని ఆదేశించారు. దీనివల్ల 2026 జూలై నాటికి ఈ కొత్త సులభతరమైన ఫీచర్లు దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి.

ప్రతి పౌరుడికి సులభంగా, తక్కువ ధరలోనే డిజిటల్ అనుసంధానాన్ని అందించాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేయడానికి ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ప్రయత్నాల్లో ఈ సంస్కరణలు ఒక భాగం.

కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా నాయకత్వంలో ఇంటర్నెట్ అందరికీ సులభంగా లభించడం, పరస్పర అనుసంధానం, వినియోగ సౌలభ్యం, ప్రజలు దీనిని ఎక్కువగా ఉపయోగించేలా చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పీఎం-వాణి వైఫై వ్యవస్థ ఒక సమగ్ర మార్పునకు లోనవుతోంది.

ఈ మార్పుల అమలును వేగవంతం చేయడానికి, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని ఇటీవల శాఖాధికారులు, భాగస్వాములతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

ఈ సంస్కరణల గురించి డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ.. "ప్రజలందరికీ పబ్లిక్ వైఫై సేవలను అందించడానికి పీఎం వాణి మనకున్న ఒక అద్భుతమైన వేదిక. ఇప్పుడు దీని వాడకాన్ని మరింత సులభం చేస్తున్నాం. క్యూఆర్ ఆధారిత లాగిన్ ద్వారా మీ ఫోన్‌తో కేవలం ఒక కోడ్‌ను స్కాన్ చేసి, మీ ల్యాప్‌టాప్‌ను సులువుగా కనెక్ట్ చేసుకోవచ్చు. కొద్దిసేపు మాత్రమే ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారుల కోసం 15, 30, 60 నిమిషాల చిన్న ప్లాన్లను అందుబాటులోకి తేవాలని హాట్‌స్పాట్ ఆపరేటర్లకు సూచించాం" అని తెలిపారు.

నేటి డిజిటల్ యుగంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, ప్రయాణికులు, రోజువారీ ప్రయాణం చేసేవారు, ఉద్యోగులు, చిన్న వ్యాపారాలకు మద్దతుగా నిలుస్తూ... పబ్లిక్ వైఫై ఒక ముఖ్యమైన ప్రజా వినియోగ సేవగా అవతరిస్తోందని ఆయన పేర్కొన్నారు.

క్యూఆర్ గుర్తింపు ద్వారా సులభంగా ల్యాప్‌టాప్ లాగిన్

పీఎం వాణి సేవలను సులభంగా వినియోగించుకునేందుకు వీలుగా ల్యాప్‌టాప్‌లు వంటి ఇతర అదనపు పరికరాల కోసం క్యూఆర్ ఆధారిత లాగిన్ పద్ధతిని టెలికమ్యూనికేషన్ల శాఖ ప్రస్తుతం అనుమతిస్తోంది. లాగిన్ పేజీలో ఉండే క్యూఆర్ కోడ్‌ను, ముందే వెరిఫై చేసిన స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా స్కాన్ చేసి వినియోగదారులు ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకోవచ్చు. ఇది ఎలాంటి ఇబ్బంది లేకుండా వేగవంతమైన, సురక్షితమైన అనుభవాన్ని అందిస్తుంది.

**సౌకర్యవంతమైన స్వల్పకాలిక ప్లాన్లు**

రవాణా కేంద్రాలు, మాల్స్ వంటి బహిరంగ ప్రాంతాలలో ఉండే వినియోగదారులకు సహాయపడటానికి టెలికమ్యూనికేషన్ల శాఖ ఆపరేటర్లకు ఒక సూచన చేసింది. చిన్న ప్యాకెట్ల రూపంలో ఉండే 15, 30, 60 నిమిషాల కాలపరిమితో కూడిన ప్లాన్లను అందించాలని కోరింది.

ఈ ప్లాన్లు ప్రయాణికులకు, విద్యార్థులకు ఇంటర్నెట్ ఖర్చును బాగా తగ్గిస్తాయి. అదే సమయంలో వైఫై ఆపరేటర్ల ఆదాయాన్ని, హాట్‌స్పాట్‌ల వినియోగాన్ని పెంచుతాయి.

**ప్రామాణికమైన హాట్‌స్పాట్ గుర్తింపు**

వినియోగదారులు అసలైన, నమ్మకమైన నెట్‌వర్క్‌లను సులభంగా గుర్తించడానికి వీలుగా వైఫై పేర్ల విధానాన్ని పీఎం వాణి బ్రాండింగ్‌తో ప్రామాణీకరించారు.

అంటే అన్నింటికీ ఒకే తరహా పేరు వచ్చేలా చేశారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రారంభించిన పీఎం వాణి వ్యవస్థ... పీడీఓలు, పీడీఓఏలు, యాప్ ప్రొవైడర్ల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా విస్తరించదగిన, తక్కువ ధరకే ఇంటర్నెట్‌ను అందిస్తోంది.

దేశవ్యాప్తంగా పబ్లిక్ వైఫై మౌలిక సదుపాయాల వాడకాన్ని మరింతగా పెంచడమే ఈ సంస్కరణల ముఖ్య ఉద్దేశం.

# రైతుల ఇబ్బందులను పట్టించుకోని ప్రభుత్వం

## -బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



అమరావతి, మే 28:రాష్ట్రంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ ఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా, నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ తండా గ్రామంలో గల కొనుగోలు కేంద్రాలను గురువారం పార్టీ నేతలు సందర్శించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ముల్క కొమురయ్య, ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామారావు పటేల్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బి. లక్ష్మీ నరసయ్య, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆవేదన

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపునకు లారీలు సక్రమంగా రావడం లేదని, క్వింటాకు రూ. 60 చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తోందని రైతులు బీజేపీ నేతల దృష్టికి తెచ్చారు. రవాణా సదుపాయం లేక అకాల వర్షాలకు పంట ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వంపై విమర్శలు

ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతోందని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం 80 శాతం ధాన్యం కొనుగోలు చేశామని చెబుతున్నా, వాస్తవానికి 40 శాతం కూడా పూర్తి కాలేదని ఆరోపించారు. రవాణాకు తగినన్ని లారీలను సమకూర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా పోరాడతామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కడెం మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్, మండల నాయకులు వి. శ్రీరామ్, రాపర్తి శ్రీనివాస్, జక్కుల సత్తన్న, అమరవేణి రవీందర్ గౌడ్, కళ్లెం రమణారెడ్డి, ధర్మపురి తిరుమలయ్య, గట్ల నల్లగొండ, ములికి కృష్ణ, సకినాల ప్రవీణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చర్యలపై మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆగ్రహం



నల్గొండ, మే 28:చిలుపూర్ మండలంలోని లింగంపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనచిలుపూర్ మండలంలోని లింగంపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన ఆయన, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, రవాణా మరియు రాత్రిపూట విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని, మిల్లర్లు అదనపు తూకాలు వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గన్నీలు ఉంటే లారీలు రావడం లేదని, లారీలు వస్తే ధాన్యం దించుకోకపోవడం వంటి సమస్యలతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారిందని మండిపడ్డారు.

"వారం రోజుల్లో ఒక్క గింజ కూడా మిగలకుండా కొంటామని చెప్పి, ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నారు" అని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పిస్తూ, ఆయన కాంగ్రెస్‌కు తొత్తుగా మారిపోయారని ఆరోపించారు. రైతు సమస్యలపై మాట్లాడకుండా, రూ. 1400 కోట్ల అంటూ ఫ్లెక్సీల రాజకీయాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయే వారం రోజుల్లోపు ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయకపోతే, రైతులను కూడగట్టుకుని మహాధర్నా చేస్తామని డాక్టర్ రాజయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంకటి రవిందర్, రచ్చ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బక్కని క్షమాపణలు చెప్పాలి

## -బక్కని నరసింహులుపై తెలంగాణ యువజన సంఘం ఆగ్రహం

సూర్యాపేట, మే 28: తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ మహానాడులో వ్యాఖ్యలు చేసిన టీటీడీపీ మాజీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ టీడీపీ ఇంచార్జి బక్కని నరసింహులు వెంటనే తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తల్లి విగ్రహం వద్ద బక్కని నరసింహులు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అనంతుల మధు మాట్లాడుతూ, బక్కని నరసింహులు వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. "తెలంగాణ అనేది డిక్షనరీలో ఒక పదం మాత్రమే కాదు, నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవం" అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రపై అవగాహన లేకుండా బాధ్యతారహితంగా మాట్లాడొద్దని సూచించారు. తెల్లపూర్ శాసనంలో కూడా తెలంగాణ ప్రస్తావన ఉందని గుర్తు చేస్తూ, రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యల ను సహించేది లేదని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాషిపంగు సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు దారవత్ వెంకటేష్ నాయక్, జక్కలి గోపి, చింతకాయల మహేష్, లావుడ్యా బాలాజీ నాయక్, పోలోజు మహేష్ చారి పాల్గొన్నారు.

# అక్రమ ఆరోపణలను నిరూపిస్తే రాజీనామా చేస్తా

## -ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సవాల్

అమరావతి, మే 28: రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం అచ్చంపేటలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ నేతలపై ఘాటు విమర్శలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి, హౌస్ అరెస్టులు చేయించారని ఎమ్మెల్యే ఆరోపించారు. బీఎస్పీలో ఉన్నప్పుడు కేసీఆర్‌ను "దొరల పాలన" అని విమర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇప్పుడు అదే కేసీఆర్‌ను దేవుడిగా పొగడటం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా పోలీసు వ్యవస్థను విమర్శించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సవాల్

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై వంశీకృష్ణ తీవ్ర ఆరోపణలు చేశారు. "రాజకీయాల్లోకి వచ్చినప్పుడు మూడు షాపులు ఉన్న వ్యక్తి, ఇప్పుడు వందల షాపులకు యజమానిగా ఎలా ఎదిగారు" అని ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్‌లో మినీ ట్యాంక్‌బండ్ పేరుతో వేల కోట్ల నల్లమట్టి అక్రమ రవాణా జరిగిందని ఆరోపించిన ఆయన, తనపై చేస్తున్న అక్రమ ఇసుక రవాణా ఆరోపణలను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. అలాగే, కొండారెడ్డిపల్లి సాయిరెడ్డి మరణంలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుల పాత్ర ఉందని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**

అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అడ్డుకునేందుకు మర్రి జనార్దన్ రెడ్డి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టులను ఆశ్రయిస్తున్నారని, ఈ ప్రాజెక్టును ఆపడం ఎవరి తరం కాదని వంశీకృష్ణ తేల్చిచెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ప్రభుత్వం ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేస్తోందని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పరిటాల సునీతకు భారీ గజమాల సన్మానం

## -రామగిరిలో వేడుకల్లో సందడి

అమరావతి, మే 28:రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినాన్ని పురస్కరించుకుని రామగిరిలోని టీడీపీ కార్యాలయం వద్ద ధర్మవరం నియోజకవర్గ పరిటాల అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు భారీ గజమాల వేసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిగిచెర్ల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ, ప్రజాసేవలో పరిటాల సునీత చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. మహిళల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా పరిటాల సునీత గుర్తింపు పొందారని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చర్యలపై మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆగ్రహం



అమరావతి, మే 28:చిలుపూర్ మండలంలోని లింగంపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన ఆయన, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, రవాణా మరియు రాత్రిపూట విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని, మిల్లర్లు అదనపు తూకాలు వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గన్నీలు ఉంటే లారీలు రావడం లేదని, లారీలు వస్తే ధాన్యం దించుకోకపోవడం వంటి సమస్యలతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారిందని మండిపడ్డారు.

"వారం రోజుల్లో ఒక్క గింజ కూడా మిగలకుండా కొంటామని చెప్పి, ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నారు" అని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పిస్తూ, ఆయన కాంగ్రెస్‌కు తొత్తుగా మారిపోయారని ఆరోపించారు. రైతు సమస్యలపై మాట్లాడకుండా, రూ. 1400 కోట్ల అంటూ ఫ్లెక్సీల రాజకీయాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయే వారం రోజుల్లోపు ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయకపోతే, రైతులను కూడగట్టుకుని మహాధర్నా చేస్తామని డాక్టర్ రాజయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంకటి రవిందర్, రచ్చ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి వచ్చిన 'ఐడీవై 2026' బహుభాషా హ్యాండ్‌బుక్

న్యూఢిల్లీ, మే 28:'అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై)- 2026'కు సంబంధించిన సన్నాహాలు దేశం నలుమూలలతోపాటు ప్రపంచం అంతటా కూడా జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ దీని నిర్వహణతో ముడిపడిన ఆసక్తిదారులందరినీ దృష్టిలో పెట్టుకొని విస్తృత 'ఐడీవై హ్యాండ బుక్- 2026'ను తీసుకువచ్చింది. నిర్వాహకులు, సంస్థలు, యోగా సాధకులు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, సాముదాయిక సమూహాల సహకారాన్ని తీసుకుని ఈ బహు భాషా చిన్న పుస్తకాన్నిరూపొందించారు. ఐడీవై, కామన్ యోగా ప్రోటోకాల్ (సీవైపీ), మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్య అవకాశాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందడానికి కూడా పనికివచ్చే ఓ సరళమైన దస్తావేజులా తీర్చిదిద్దారు.

ఇంగ్లిషు, హిందీ భాషలతో పాటు 21 ప్రాంతీయ భాషల్లో లభ్యమయ్యే ఈ పుస్తకం.. అంతర్జాతీయ యోగా దినోత్సవం, కామన్ యోగా ప్రోటోకాల్ (సీవైపీ), మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రధాన కార్యక్రమాలతో పాటు 2026వ సంవత్సరానికి సంబంధించిన అవకాశాల సమాచారాన్ని ఒకే చోట గుదిగుచ్చి అందిస్తోంది.

ఈ పుస్తకం యోగాతో పాటు ఐడీవైతో ముడిపడిన ప్రామాణిక సమాచారాన్ని అనేక భారతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకువచ్చి దీని సౌలభ్యాన్ని పెంచి, విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనుంది. విద్యాసంస్థలు, ప్రభుత్వ విభాగాలు, పౌర సమాజ సంస్థలతో పాటు యోగాకు సంబంధించిన కార్యకలాపాలను ఏర్పాటు చేయడంలో భాగం పంచుకున్న సాముదాయిక సమూహాలు సహా దేశమంతటా ఆసక్తిదారులకు సహకారాన్ని అందించడం కోసం ఈ పుస్తకాన్ని రూపొందించారు.

ఐక్యరాజ్యసమితి 2014లో ఆమోదం తెలిపినప్పటి నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం పురోగమిస్తూ వచ్చిన తీరుపై సంక్షిప్త వివరణను ఈ చిన్నపుస్తకం అందిస్తుంది. అంతేకాక, ఐడీవై 2026 సందర్భంగా నిర్వహించాలనుకుంటున్న ప్రధాన కార్యక్రమాల రూపురేఖలను కూడా ఇది తెలియజేస్తుంది. ఆయా కార్యక్రమాల్లో.. 'యోగా సంగమ్', 'హరిత యోగా', 'యోగా సమావేశ్', 'యోగా పార్క్', 'యోగా అన్‌ప్లగ్‌డ్' వంటి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యక్రమాల వివరణను చేర్చారు. అలాగే 2026 జూన్ 21 వరకూ చేపట్టబోయే కార్యకలాపాలను ఒక క్రమపద్ధతిలో పొందుపరిచారు.

సమాచారాన్ని తెలియజేయడం ఒక్కటే కాకుండా, ఆచరణీయ డిజిటల్ టూల్‌కిట్‌గా కూడా ఈ చిన్నపుస్తకం ఉపయోగపడుతుంది. దీనిలో క్యూఆర్ కోడ్, సూచనలతో కూడిన సామగ్రికి దారితీసే లింకులను ఇచ్చారు. వాటిలో ఇంగ్లిషు, హిందీ భాషలతో పాటు 21 ప్రాంతీయ భాషల్లోనూ ఉమ్మడి యోగా ప్రోటోకాల్ వీడియోలు ఉన్నాయి. వాటిని చూసి, దేశ పౌరులు ప్రామాణిక యోగా మార్గదర్శకత్వాన్ని సులభ శైలిలో అవగాహనను ఏర్పరుచుకోవచ్చు.

ఈ చిన్న పుస్తకంలో మైగవ్ ద్వారా ఏర్పాటు చేసే పోటీలు, ప్రజల భాగస్వామ్యం తాలూకు వివిధ కార్యకలాపాలతో పాటు భాగస్వామ్యానికి గల అవకాశాల సమాచారాన్ని పొందుపరిచారు. ఇవి ఈ సంవత్సరంలో రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పౌరులు చురుకుగా పాలుపంచుకొనేటట్లు వారికి ప్రోత్సాహాన్ని ఇస్తాయి.

# అప్రమత్తంగా భద్రతా వలయం

## మహబూబాబాద్‌లో విస్తృత తనిఖీలు

మహబూబాబాద్, మే 28:పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు, పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు నిఘాను పెంచారు. టౌన్ సీఐలు ఎల్. రఘుపతి రెడ్డి, జి. ఉమా ఆధ్వర్యంలో బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.

భక్తులతో రద్దీగా ఉండే ఈద్గాలు, దర్గాలు, ప్రధాన కూడళ్లతో పాటు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, నెహ్రూ సెంటర్, తొర్రూరు బస్ స్టాండ్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వదిలేసి వెళ్ళిన బ్యాగులు, ఇతర వస్తువుల ను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, భక్తులు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఒట్టావాలో పీయూష్ గోయల్ ఉన్నత స్థాయి చర్చలు... భారత్-కెనడా సీఈపీఏ ఒప్పందాన్ని గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించిన కెనడా ప్రధాని మార్క్ కార్నీ

న్యూఢిల్లీ, మే 28: భారత్-కెనడా ఆర్థిక సంబంధాల పునరుద్ధరణ దిశగా కీలక ముందడుగు వేస్తూ.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ కెనడాలోని ఒట్టావా పర్యటనకు వెళ్లారు. 100కు పైగా కంపెనీల పరిశ్రమల అధిపతులతో ఇప్పటివరకు కెనడాకు వెళ్లిన అతిపెద్ద భారత వాణిజ్య ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. భారత్, కెనడాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య, ఆర్థిక సంబంధాలను పెంపొందించడమే మే 25న ఒట్టావా.. 26, 27 తేదీల్లో టొరంటో నగరాల్లో సాగే మూడు రోజుల పర్యటన ముఖ్య ఉద్దేశం. భారత్-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) కోసం ప్రస్తుత చర్చలను వేగవంతం చేయటంపై ఈ పర్యటన దృష్టి సారిస్తుంది.

మొదటి రోజు ఒట్టావా పర్యటన సందర్భంగా వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, వ్యవసాయం, వ్యూహాత్మక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కెనడా సీనియర్ నేతలు, మంత్రుల తో శ్రీ గోయల్ వరుస ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు.

కెనడా ప్రధానమంత్రి గౌరవ మార్క్ కార్నీని కలిసిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరఫున కేంద్రమంత్రి శ్రీ పీయూష్ గోయల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రధానమంత్రి కార్నీ భారత్ పర్యటనను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ పర్యటన భారత్-కెనడా భాగస్వామ్యానికి నూతనోత్తేజాన్ని, నూతన విశ్వాసాన్ని అందించిందన్నారు. పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయటంపై ఇరుపక్షాలు భవిష్యత్ కార్యాచరణతో కూడిన చర్చలు జరిపారు. భారత్-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) త్వరలోనే ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భారతదేశంతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గేమ్ ఛేంజర్ అవుతుందని, ఇది భారీ నూతన మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుందని ప్రధానమంత్రి కార్నీ స్పష్టం చేశారు. సమతుల్య, వాణిజ్యపరంగా అర్థవంతమైన, ప్రతిష్ఠాత్మకమైన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం పట్ల ఇరుపక్షాలు నిబద్ధతను వెల్లడించాయి. ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ రెండు దేశాల వాణిజ్యానికి, పౌరులకు స్పష్టమైన ప్రయోజనాలను చేకూర్చే విధంగా ఒప్పందాన్ని రూపొందించేందుకు కృషి చేయాలని ఆయా దేశాల బృందాలను ఆదేశించాయి.

భారత్-కెనడా సీఈపీఏ చర్చలను ముందుకు తీసుకెళ్ళటంపై కెనడా అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మణీందర్ సిద్ధూతో శ్రీ పీయూష్ గోయల్ నిర్మాణాత్మక ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరుదేశాల మంత్రులు ఇప్పటివరకు పూర్తయిన చర్చల ఫలితాలను సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణపై భవిష్యత్తు అవకాశాలను గుర్తించారు. 2026 చివరి నాటికి సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాన్ని ముగించాలన్న నిర్ణయాన్ని ఇరుపక్షాలు స్పష్టం చేశాయి.

ప్రతిపాదిత సీఈపీఏ.. ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయటమే కాక, ఉభయదేశాల వాణిజ్యానికి, పౌరులకు స్పష్టమైన ప్రయోజనాలను చేకూరుస్తూ, ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది.

కెనడా వ్యవసాయ, అగ్రి-ఫుడ్ శాఖ మంత్రి గౌరవ శ్రీ హీత్ మెక్‌డొనాల్డ్‌తో జరిగిన నిర్ణయాత్మక సమావేశంలో.. ఆహార భద్రత, సుస్థిరత, వ్యవసాయ సాంకేతికతలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ వ్యవసాయ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయటంపై చర్చలు జరిగాయి. ఆహార శుద్ధి రంగంలో పరస్పర సహకారానికి అర్థవంతమైన అవకాశాలను ఇరుపక్షాలు అన్వేషించాయి. ఇటువంటి సహకారం భారతదేశ రైతులు, ఉత్పత్తిదారుల ఆదాయాలను పెంచటంలో కీలక పాత్ర పోషిస్తుందని, రెండు దేశాల మధ్య వ్యవసాయ అనుసంధానాన్ని మరింత పెంపొందించేందుకు దోహదపడుతుందని స్పష్టం చేశారు.

కెనడా విదేశాంగ మంత్రి శ్రీమతి అనితా ఆనంద్‌తో శ్రీ పీయూష్ గోయల్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. భారత్-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యానికి వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక అనుసంధానతల ప్రాముఖ్యతను తెలియజేశారు. భారత్‌లో విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, రవాణా, డిజిటల్ మౌలిక సదుపాయాలు, వినియోగదారుల రంగాలు, కెనడా దీర్ఘకాలిక పెట్టుబడులకు మరింత సహకారానికి గొప్ప అవకాశాలను కల్పిస్తున్నాయని మంత్రి అన్నారు. ఆర్థిక, వ్యూహాత్మక కోణాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే నిబద్ధతను ఇరుపక్షాలు స్పష్టం చేశాయి.

ఒట్టావాలో మొదటి రోజు పర్యటనను శ్రీ పీయూష్ గోయల్ విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా కెనడా అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మణీందర్ సిద్ధూ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. భారతదేశ అద్భుతమైన వృద్ధి ప్రయాణాన్ని ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలు, వృద్ధి చెందుతున్న కార్యాచరణ స్ఫూర్తి, విస్తృతమైన, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, విస్తరిస్తున్న మార్కెట్ అవకాశాలే ఈ వృద్ధికి శక్తి అని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేయటంలో ప్రవాస భారతీయులు అందిస్తున్న విశేష సహకారాన్ని శ్రీ పీయూష్ గోయల్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

మే 26, 27 తేదీల్లో టొరంటోలో పరిశ్రమల రౌండ్ టేబుల్ సమావేశాలు, బీ2బీ చర్చలతో క్రియాశీల కార్యక్రమానికి శ్రీ పీయూష్ గోయల్ ప్రాతినిధ్యం వహించనున్నారు. మంత్రిత్వ శాఖల స్థాయిలోని నిర్ణయాలు, ప్రాధాన్యత గల రంగాల్లో నిర్దిష్టమైన వాణిజ్య భాగస్వామ్యాలుగా మార్చటమే దీని లక్ష్యం.

మార్చి 2026లో ప్రధానమంత్రి మార్క్ కార్నీ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని కలిసి నిర్దేశించిన కార్యాచరణను ఈ పర్యటన ముందుకు తీసుకెళ్తుంది. 2025 మధ్యకాలం నుంచి ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చలను ఇది మరింత పటిష్టం చేస్తుంది.

మార్చి 2025లో విధి విధానాల పత్రంపై సంతకాలు జరిగినప్పటి నుంచి సీఈపీఏ చర్చలు అత్యంత వేగంగా ముందుకు సాగాయి. మార్చి 2026లో మొదటి విడత ఆన్‌లైన్ చర్చలు జరగ్గా.. మే 8, 2026 నాటికి రెండో విడత చర్చలు ముగిశాయి. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పర్యటనతో పాటు ప్రస్తుతం మే 25 నుంచి 29 వరకు ఒట్టావాలో సాంకేతికపరమైన చర్చలు కొనసాగుతున్నాయి. ఈ ప్రక్రియ పట్ల ఇరుపక్షాలు ప్రదర్శిస్తున్న చిత్తశుద్ధిని, వేగాన్ని ఈ చర్చలు స్పష్టం చేస్తున్నాయి.

ఇరుపక్షాలు విస్తృతమైన అవకాశాలను పెంచుకునేందుకు.. ఇంధనం, గనుల తవ్వకం, ఆటోమొబైల్స్, ఔషధ రంగం, టెలికమ్యూనికేషన్స్, కృత్రిమ మేథ, తోలు, వస్త్ర పరిశ్రమలతో సహా వివిధ రంగాలకు చెందిన 100 మందికి పైగా పరిశ్రమల అగ్రనేతల ప్రతినిధి బృందం అక్కడకు వెళ్లింది.

ప్రస్తుతం ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 8.5 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉండగా.. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు విస్తరించాలని ఇరుదేశాల ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి.

# రైతుల ఇబ్బందులను పట్టించుకోని ప్రభుత్వం

## -బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఆదిలాబాద్, మే 28:రాష్ట్రంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ ఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన "రైతు గోస ? బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా, నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ తండా గ్రామంలో గల కొనుగోలు కేంద్రాలను గురువారం పార్టీ నేతలు సందర్శించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ముల్క కొమురయ్య, ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామారావు పటేల్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బి. లక్ష్మీ నరసయ్య, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపునకు లారీలు సక్రమంగా రావడం లేదని, క్వింటాకు రూ. 60 చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తోందని రైతులు బీజేపీ నేతల దృష్టికి తెచ్చారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద నందీశ్వర విగ్రహం

## -ఫసల్వాదిలో ఏర్పాటుకు సన్నాహాలు

సంగారెడ్డి, మే 28: సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు



చేయనున్నట్లు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రకటించారు. గురువారం ఆశ్రమంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన విగ్రహం వివరాలను వెల్లడించారు.

ఈ నందీశ్వర విగ్రహం 30 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పు , 19 అడుగుల ఎత్తుతో రూపుదిద్దుకోనుంది. దీని నిర్మాణానికి ఉపయోగించనున్న భారీ రాయి బరువు సుమారు 684 టన్నులు ఉంటుందని తెలిపారు. ఈ విగ్రహం కోసం అవసరమైన రాయిని కంది మండలం ఎర్దనూర్ శివారులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో సేకరించినట్లు వెల్లడించారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయంలో ఉన్న నంది విగ్రహం ప్రపంచంలోనే అతిపెద్దదిగా గుర్తింపు పొందిందని, అయితే ఫసల్వాదిలో ఏర్పాటు చేయనున్న నందీశ్వర విగ్రహం దానికంటే ఎత్తు, బరువులో అధికంగా ఉండటం విశేషమని పేర్కొన్నారు. త్వరలోనే ప్రత్యేక భారీ వాహనం ద్వారా ఈ భారీ రాయిని ఊరేగింపుగా ఆశ్రమానికి తరలించనున్నట్లు తెలిపారు.

విద్యాపీఠం మీడియా ఇన్‌చార్జి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఈ మహత్తర కార్యక్రమం జరగడం ఆనందకరమని, ఇందులో భాగస్వామి కావడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. అనంతరం వారు నందీశ్వర విగ్రహ ప్రతిమ నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా పౌరులకు ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 28:దేశంలో వేరువేరు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎగబాకుతున్న నేపథ్యంలో సాధ్యమైన అన్ని ముందు జాగ్రత్త చర్యల్నీ తీసుకోవాల్సిందిగా ప్రజలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.

తగినంతగా తాగునీటిని సేవిస్తూ, ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు మంచినీళ్లు వెంట తీసుకువెళ్లాలని, కఠిన వాతావరణ స్థితుల్లో ఇతరులకు తాగునీటిని అందించి సాయపడాలని ప్రజలను శ్రీ మోదీ కోరారు.

ఉష్ణతాపం నీరసాన్ని కలిగిస్తుందని, ఫలితంగా తల తిప్పట, కళ్లు తిరగడం, వికారం కలగడం, తీవ్ర అలసటకు లోనవడం వంటి సంకేతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ప్రధానమంత్రి సూచించారు.

పిల్లలు, వృద్ధులు, బయటి ప్రదేశాల్లో పనిచేసే వాళ్లూ మరీ ముఖ్యంగా తీవ్ర ఎండవేడిమి స్థితిలో దుర్బలులుగా మారుతారని, హెచ్చరిక సంకేతాలను పట్టించుకోకపోతే ఎండదెబ్బ తగలవచ్చని శ్రీ మోదీ తెలిపారు.

వయస్సులో పెద్దవారైన తల్లితండ్రుల్ని, అవ్వాతాతల్ని, ఆత్మీయుల బాగోగులను వేడిగాడ్పుల వేళల్లో క్రమం తప్పక చూసుకోవాలని, తగినంతగా నీళ్లు తాగమంటూ వారికి గుర్తు చేస్తుండాలని, మధ్యాహ్న వేళల్లో ఇంటి బయటకు వెళ్లకుండా విశ్రాంతిని తీసుకోవాల్సిందిగా చెప్పాలని కూడా ప్రజలకు శ్రీ మోదీ పిలుపునిచ్చారు.

విపరీత వాతావరణ స్థితుల కాలంలో కరుణతో వ్యవహరించాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు. ఇళ్ల బయట, బాల్కనీల్లో, మేడల పైన, దుకాణాలు, కార్యాలయాల్లో పశు, పక్ష్యాదుల కోసం నీళ్ల గిన్నెల్ని ఉంచాల్సిందిగా ఆయన సూచించారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శ్రీ మోదీ కొన్ని సందేశాలను వరుసగా పొందుపరుస్తూ:

"భారత్‌లోని విభిన్న ప్రాంతాలు అధిక ఉష్ణోగ్రతలను, తద్వారా సవాళ్లనూ ఎదుర్కొంటున్నాయి. ఈ వేడిమి మనందరినీ బాధిస్తోంది. మీరందరూ సాధ్యమైనన్ని ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని నేను కోరుతున్నాను. దయచేసి తగినంతగా నీరు తాగుతూ ఒంట్లో నీటి పాళ్లు సరిపడా ఉండేలా చూసుకోండి.. ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు మీ దగ్గర నీళ్ళు ఉంచుకోండి. ఇతరులకు ఓ గ్లాసుడు నీళ్లు ఇవ్వండి. ఇలాంటి వాతావరణంలో, కరుణ చూపే కార్యాలు ఎంతో మేలును చేస్తాయి."

"తల తిరగడం, వాంతులు, విపరీతంగా అలుపు, ఆయాసం రావడం ఇవన్నీ ఎండ కారణంగా కలిగే నిస్సత్తువకు సూచికలు. వీటిని గమనించుకుంటూ ఉండాలి. ఎవరికైనా అసాధారణ అస్వస్థత ఏర్పడినా, బలహీనంగా ఉన్నా, లేదా తలనొప్పి వచ్చినా, వారు వెంటనే చల్లని నీడ ఉన్న చోటుకు చేరుకొనేందుకు వారికి తోడ్పడితే మేలు. వారికి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ లభించేటట్లు చూస్తే అది వారికి సహాయం చేసినట్లే అవుతుంది. బాలలు, వయోవృద్ధులు, బయటి ప్రదేశాల్లో పని చేసే వాళ్లూ తీవ్రమైన ఎండ వల్ల ముఖ్యంగా ప్రభావితులవుతారు. హెచ్చరిక సంకేతాల్ని పట్టించుకోలేదంటే తక్షణం అపాయకర స్థితి ఎదురవుతుంది.. ఇది వడదెబ్బకు కూడా దారితీయవచ్చు. ఇలాంటి వాతావరణంలో, సకాలంలో చూపే శ్రద్ధ, సావధానతలతో ఎంతో ప్రయోజనం ఉంటుంది."

"సాధ్యం అయినంతవరకూ, వయసు పైబడిన తల్లిదండ్రులను, అవ్వాతాతలను, ఆత్మీయులను ఈ వడగాడ్పుల కాలంలో జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండాలి. వారు తగినంతగా నీళ్లనీ, ద్రవపదార్థాల్నీ తాగుతూ ఉండేలా గమనించుకోండి. మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లవద్దు. ఎంతవరకూ సాధ్యపడితే అంత వరకూ విశ్రాంతి తీసుకుంటూ ఉండాలి."

"ఈ అత్యధిక వేడిమి కాలంలో, మన పరిసరాల్లోని పశు, పక్ష్యాదుల సంగతిని కూడా గుర్తుపెట్టుకొని వాటిని పట్టించుకుందాం.. రండి. మీ ఇల్లు, బాల్కనీలు, మేడలు, దుకాణాలు లేదా ఆఫీసుల బయట నీళ్లు పోసిన చిన్న పాత్రల్ని ఉంచారంటే అది దాహార్తిని గొన్న ఒక పక్షికి చేసిన జీవన దానంతో సమానమవుతుంది. ఈ కష్టకాలంలో దయాదృష్టి మనకు దారిని చూపేటట్లుగా వ్యవహరిద్దాం."

"దేశంలో వేరువేరు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత నిరంతరంగా పెరుగుతోంది. మరి దీనికి తోడు రోజువారీ జీవనంలో వేడిమితో కలిగే అనేక ఇక్కట్లూ పెరుగుతున్నాయి. మీరు ఎంత ఎక్కువ చైతన్యంతో ఉండగలిగితే అంతగానూ తప్పక మసలుకోవాలని దేశ ప్రజలకు నేను విన్నవిస్తున్నాను. దయచేసి మీరు ఒంట్లో నీళ్ల శాతం తగినంత ఉండేటట్లు చూసుకోండి, ఇంటి నుంచి బయటికి వెళ్లే సమయంలో వెంట నీళ్లను తీసుకువెళ్తూ ఉండండి. ఇలాంటి కాలంలో మీరు ఎంతగా ప్రతిస్పందన పూర్వకంగా మెలిగితే అది అంత పెద్ద ఊతంగా మారుతుంది. వీలయితే, దాహంతో ఉన్న వ్యక్తికి ఒక గ్లాసుడు నీళ్లను తప్పక అందించండి. ఇళ్ల బయటా, దుకాణాల వెలుపలా ఒక కుండలో నీళ్లను ఉంచి, ఆ నీటి కుండలో నుంచి నీళ్లు తీసుకొని తాగగలిగే పరిస్థితిని ఏర్పరించే వాళ్లను నేను మెచ్చుకుంటాను."

"అత్యధిక వేడిమితో కలిగే ఇబ్బందులు.. ఒళ్లూ, కళ్లూ తిరుగుతున్నట్లున్నా గానీ, లేదా వాంతులవుతుంటే గానీ, లేదా బాగా ఎక్కువ అలసటగా అనిపిస్తున్నా గానీ ఆ లక్షణాలను ఎంతమాత్రం చిన్నచూపు చూడవద్దు. ఒకవేళ మీ దగ్గర ఎవరైనా వ్యక్తి ఉన్నట్టుండి స్పృహ తప్పినట్లు కనిపించినా, లేదా బలహీనంగా ఉన్నట్లు తోచినా, లేదా అనారోగ్యంగా ఉన్నట్లు మీరు భావించినా, అప్పుడు ఆ వ్యక్తిని వెంటనే ఏదైనా చల్లని ప్రదేశానికో, నీడ ఉన్న ప్రాంతంలోకో తీసుకువెళ్లండి. ఆ వ్యక్తికి తాగడానికి నీళ్లు గాని, లేదా ఓఆర్ఎస్ గాని, లేదా ఇతర పానీయాలని గానీ ఇవ్వండి.. ఇలా చేసినందువల్ల శరీరానికి ఉపశమనం కలుగుతుంది. పిల్లలు, పెద్దవాళ్లు, ఎండలో పనిచేసే వాళ్లు ఈ భీకరమైన వేడిమితో అందరి కన్నా ఎక్కువ ప్రభావితులవుతారు. సకాలంలో శ్రద్ధ తీసుకోకపోతే, ఈ స్థితి వడదెబ్బ వంటి గంభీర సమస్యగా మారే ప్రమాదం పొంచి ఉంటుంది. ఇలాంటప్పుడు మీరు కనబరిచే అవగాహన, సంరక్షణ ఒక వ్యక్తి జీవనాన్ని కాపాడ గలుగుతాయి."

"సాధ్యమైనప్పుడల్లా, మీ తల్లితండ్రులు, తాత- అవ్వలకు, ఇతర ప్రయోజనాలకు ఫోన్ చేసి వారి యోగక్షేమాలను తప్పక అడిగి తెలుసుకుంటూ ఉండండి. చాలినంత నీటిని తాగాల్సిందని, మధ్యాహ్నం ఎండ బాగా ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు పోవద్దని, వీలయినంత వరకూ విశ్రాంతి తీసుకోవాల్సిందని వారికి సలహాలు చెబుతూ ఉండండి.""ఈ ప్రచండ తాపంలో మనం మన చుట్టుపక్కల పశు, పక్షులను కూడా పట్టించుకోవాలి. మన ఇల్లు, బాల్కనీ, మిద్దె, దుకాణం లేదా కార్యాలయాలకు వెలుపల నీళ్లతో నిండిన ఒక చిన్నపాటి బకెటును ఉంచారంటే దాహంతో అల్లాడే పక్షుల ప్రాణాలను కాపాడినవాళ్లవుతారు. రండి.. ఈ కఠినమైన రోజుల్లో పూర్తి ప్రతిస్పందన గుణంతో, కరుణ తో ఒకరి పట్ల మరొకరం మరింత శ్రద్ధ వహిద్దాం" అని పేర్కొన్నారు.

# సదాశివపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## -విద్యుద్దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన -మహిళాశక్తి భవన నిర్మాణ పనుల ప్రారంభం.



సంగారెడ్డి, మే 28: (నేటినిజం ప్రతినిధి):టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సదాశివపేట పట్టణం మరియు మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆవె పేర్కొన్నారు.

### రూ. 93 లక్షలతో ఆధునిక విద్యుద్దీపాల ఏర్పాటు

సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులతో కోహీర్ బేస్ నుంచి దుర్గమ్మ దేవాలయం వరకు, ఆత్మకూర్ గౌని నుంచి సిద్ధాపూర్ గౌని వరకు రూ. 93 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఆధునిక విద్యుద్దీపాల పనులకు నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు.

అనంతరం సిద్ధాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్‌పర్సన్ రేణుక చిరంజీవి, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మున్సిపల్ కమిషనర్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

మాలపాడులో మహిళాశక్తి భవన నిర్మాణ ప్రారంభం

సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆవె మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం డ్వాక్రా రుణ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్‌కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, గ్రామ కార్యదర్శి, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండల సమాఖ్య సమావేశంలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట మండల సమైక్య కార్యాలయంలో ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో గత సంవత్సరం నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మహిళా శక్తి పథకాల అమలు, జీవనోపాధి ప్రణాళికలు, మహిళల ఉపాధి అవకాశాల విస్తరణ, పెట్రోల్ బంక్‌లు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్

నల్గొండ, మే 28:రాష్ట్ర ఖజానా, ఖాతాల శాఖ , తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభమైంది.

ఈ నెల 31వ తేదీలోపు డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘర్ష రాజేశ్వర రావు మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులు తమ సర్వీస్ రిజిస్టర్లలోని వివరాలను పూర్తిస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పాల మనోహర్, తిరుపతి, రాజన్న, రమేష్, శ్రీనివాస్, రవీందర్, గంగన్న, అరుణ, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

ఆదిలాబాద్, మే 28:కొమరం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బంబార గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీ నుండి హైవే రోడ్డు వరకు నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు లోహబడే ఉమేష్, కోట్నాక రాంశవ్, భూరి శాలమ్మ, పొన్నాల వెంకటి, లోహబడే బాబురావు, లోహబడే తిరుపతి, మాండోకర్ మల్లయ్యతో పాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

## మే 29.. చరణ్ సింగ్ వర్ధంతి సందర్భంగా...

పరిశ్రమ కంటే వ్యవసాయం ప్రాధాన్యతను, యాంత్రిక ఉత్పత్తి కంటే ఉపాధి ప్రాధాన్యతను వాదిస్తూ, గాంధీ సూత్రాలతో భారతదేశ అభివృద్ధి కోసంచౌదరి చరణ్ సింగ్ ను చరిత్రకారులు, ప్రజలు 'భారతదేశపు రైతుల విజేత' గా గుర్తించారు. వ్యవసాయపరంగా ఆధిపత్యం కలిగిన మీరట్ జిల్లాలోని గ్రామీణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన

స్వతంత్ర భారతదేశంలో ఏకైక ప్రముఖ రైతు నాయకుడు.


ఆయన ఉత్తరప్రదేశ్‌లో భూసంస్కరణల ప్రధాన రూపశిల్పి, రాష్ట్రమంతా ఏకరీతిగా వుండేలా భూ కమతాలపై సీలింగ్‌ను తగ్గించే లక్ష్యంతో 1960 భూ హోల్డింగ్ చట్టం తీసుకురావడంలో ముఖ్యమంత్రిగా కీలకపాత్ర పోషించారు. 1952లో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేస్తున్నప్పుడు జమిందారీ వ్యవస్థను రద్దు చేసే ప్రయత్నాలకు ఆయన నాయకత్వం వహించారు. రుణ విముక్తి బిల్లు 1939 సూత్రీకరణ అమలు ఆయన నాయకత్వంలో జరిగింది. వడ్డీ వ్యాపారుల నుంచి రైతాంగానికి ఉపశమనం కలిగించడమే ఈ బిల్లు లక్ష్యం.

1950లలో ఉత్తరప్రదేశ్ లోని అప్పటి ముఖ్యమంత్రి పండిట్ గోవింద్ వల్లబ్ పంత్ పర్యవేక్షణలో భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని అత్యంత విప్లవాత్మక భూ సంస్కరణల చట్టాలను రూపొందించడంలోను, వాటిని ఆమోదించడంలోనూ చరణ్ సింగ్ మంచి గుర్తింపు పొందాడు.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు.

రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరు గాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏ నాడూ ఉండదు. లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి.

ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకు తున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.



కౌలు రైతులకైతే స్వంత భూమి కాక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయంకు నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ...వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమిందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.రైతులు మరియు గ్రామీణాభివృద్ధికి ఆయన జీవితాంతం చేసిన కృషికి గుర్తింపుగా, న్యూఢిల్లీలోని రాజ్ ఘాట్ స్మారక సముదాయంలో కిసాన్ ఘాట్ ("రైతుల వేదిక") అని పిలువబడే ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు .



-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

# ఈనెల 30,31న పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్ కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ తరగతులు

**శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,**
**ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక..**
**శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి..బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



కరీంనగర్, మే 28: (నేటినిజం ప్రతినిధి) పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్( కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ) తరగతులు ఈనెల 30, 31 న నిర్వహించనున్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజులపాటు శిక్షణ తరగతులను ఘనంగా నిర్వహించడానికి , నిర్వహణ నిమిత్తం వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం రోజున శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో, శిక్షణా తరగతుల కు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ . భారతీయ జనతా పార్టీ సంస్థా గత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించేందుకు పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్(శిక్షణ కార్యక్రమం) దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతా వాదం , అంత్యోదయ (చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమం ) సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం, పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం కరీంనగర్ జిల్లాలో ఈనెల 30,31 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతుల ప్రారం భోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ అపేక్షితులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సంచలన సమితి ప్రముఖ్ గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ ప్రముఖ్ కళ్ళెం వాసుదేవ రెడ్డి వ్యవస్థ ప్రముఖ్ ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి, సహ ప్రముక్ చింతం శ్రీనివాస్ వివిధ విభాగాలకు సంబంధించిన ప్రముక్ లు, ప్రబంధకులు బోంతల కళ్యాణ్ చంద్ర , సుగుర్తి జగదీశ్వర చారి, కనుమల్ల గణపతి, దండు కొమురయ్య, రంగు భాస్కరాచారి, పుప్పాల రఘు, అడిచేర్ల రాజు, బండ రమణ రెడ్డి , గుంజేటి శివకుమార్ , పైడిపల్లి శ్రీనివాస్ , రామిడి మహేందర్ రెడ్డి ,బుట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, వేల్పుల ఓదెలు, గడ్డం అరుణ్ గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కన్నం సాయి, అలివేలు సమ్మిరెడ్డి , దాసరి రమణారెడ్డి, కనుగంటి మధుకర్ రెడ్డి దూలం కిరణ్ , గుర్రాల వెంకటరెడ్డి, బోనాల మోహన్ , తనకు సాయి, అన్నాజీ వినీత్ కుమార్ , ప్రఫుల్ , జి వినోద్ , కడార్ల విమల్ కుమార్ , జయంత్ , కాల్వ శ్రీనివాస్, వి. ప్రవీణ్, రాపాక ప్రవీణ్ , కొట్టాల శ్రీనివాస్, జక్కోజు అనిల్ కుమార్ , బూడిద అశోక్ , రమేష్, అందేశేఖర్, దుర్శెట్టి అజయ్, దురిశెట్టి రమేష్ , ఎర్రోజు లక్ష్మణ్ , సంఘ నరేష్, చల్లూరి శ్రీధర్ , బుర్ర శ్రీనివాస్ , జాడి రాజు , ప్రదీప్ రెడ్డి, రవీందర్ యాదవ్, ఆకుల అనిల్, జంగ సునీల్ రెడ్డి , పి .కృష్ణ కిషోర్, కొయ్యడ శ్రీనివాస్ , గొల్లపల్లి మల్లేశం, పబ్బ తిరుపతి, కసాడి సంపత్ , సుగుణాకర్, సంతోష్ లతోపాటు మహిళా విభాగానికి సంబంధించి గుర్రాల నిర్మలారెడ్డి, చొప్పరి జయ శ్రీ , ఆవుల కీర్తి, చింతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

వరంగల్, మే 28:రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. గురువారం భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతి, దిగుమతి ప్రక్రియలో జాప్యం జరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా గాలిలో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. కనీసం ముఖ్యమంత్రి నియోజకవర్గంలో కూడా రైతులు నిరసన తెలిపే దుస్థితి ఏర్పడిందని, దీనిని ప్రజలు గమనించాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మరో రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిస్తే, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**బీజేపీ యాత్రపై వ్యంగ్యం**

"రైతు గోస- బీజేపీ భరోసా" యాత్ర రైతుల సమస్యలను చూడటానికి కాకుండా, పార్టీ ప్రచారానికి వచ్చినట్లుగా హంగు ఆర్భాటాలతో సాగుతోందని ఎద్దేవా చేశారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్య తాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

పంట పొలాలను దగ్ధం చేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, రైతులు అటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ వాసాల లావణ్య, డాక్టర్ శ్రీనివాస్


**- త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ.**
**- అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి..**



రాజన్న సిరిసిల్ల, మే 28: (నేటినిజం ప్రతినిధి): ఈద్-ఉల్-అధా (బక్రీద్) పండుగ సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5 వార్డ్ ఇస్లాం నగర్ లో జరిగినటువంటి బక్రీద్ ప్రార్థనలో వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు . త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో [illegible] జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# తిప్పాపూర్‌లో భవ్యంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం దాతల సహకారంతో అన్ని హంగులతో ముస్తాబు

రాజన్న సిరిసిల్ల, మే 28: (నేటినిజం ప్రతినిధి): రాజన్న దక్షిణకాశీ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో గౌడ కులస్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని భవ్యంగా పునర్నిర్మించారు. శిల్పకళా నైపుణ్యంతో రూపొందించిన అమ్మవారి విగ్రహాలకు రంగురంగుల పెయింటింగ్‌లు వేయడంతో ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయం చుట్టూ స్టెయిన్‌లెస్ స్టీల్ జాలీలు, ఆకర్షణీయమైన గేట్లు ఏర్పాటు చేసి అన్ని హంగులతో ముస్తాబు చేశారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలందరికీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ కీ.శే. కొండ రాములు పటేల్ జ్ఞాపకార్థంగా కొండ కుటుంబ సభ్యులు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఆలయ నిర్మాణం కోసం రూ.1 లక్ష విరాళం ప్రకటించారు.అలాగే ఎల్లమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ, కళ్యాణోత్సవం సందర్భంగా అమ్మవారికి చీర, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం కోసం రూ.50 వేల నగదును ఎల్లమ్మగుడి నిర్మాణ ట్రస్ట్ అధ్యక్షులు, సభ్యులకు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, కొండ కనుకయ్య పటేల్ అందజేశారు.గ్రామస్థులు, భక్తులు కొండ కుటుంబ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు.



# త్యాగంతోనే జన్మకు స్వార్థకత

**- ముస్లిం మత పెద్దలు ప్రవచనం**
**- జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలు**
**- ఈద్గా మైదానాలు,మసీదులో ప్రత్యేక ప్రార్థనలు**

రాజన్న సిరిసిల్ల, మే 28: (నేటినిజం ప్రతినిధి): మానవ జన్మ ఎత్తిన వారు ప్రతి ఒక్కరు తమకు లభించిన దాంట్లో ఇతరులకు ఎంతో కొంత త్యాగం చేయడంతో జన్మకు సార్థకత లభిస్తుందని ముస్లిం మత పెద్దలు ప్రవచనమిచ్చారు.. ముస్లిం సోదరులు పండుగల్లో విశిష్టమైన బక్రీద్ పండుగ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. జిల్లాలోని అన్ని ఈద్గా మైదానాలు, మసీదులలో గురువారం ఉదయం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ త్యాగం యొక్క విశిష్టతను తెలియజేస్తుందని ప్రతి ఒక్కరు స్వార్థం తగ్గించుకొని ఇతరులకు సహాయ పడేలా ఉండాలని పిలుపునిచ్చారు. బక్రీద్ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. జిల్లా లోని రాజన్న సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాల్లో ఈద్గా మైదానాల్లో బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం (అ.స) కు ఇద్దరు భార్యలు బిబిసారా, బీబీ హాజిరా వీరికి చాలా కాలం వరకు సంతానం లేదని లేక పుట్టిన కొడుకును ఇస్మాయిల్ (అ.స) అని పేరు పెట్టారు.ఇస్మాయిల్ (అ.స) అన్ని పనుల్లో తండ్రిగా చీరలు వాడుగా ఉండేవాడు ఇబ్రహీం (అ.స)కు ఒకరోజు స్వప్నంలో తన ఎదిగిన కుమారుడు ఇస్మాయిల్ (అ.స) స్వప్నంలో తన ఎదిగిన కుమారుడు ఇస్మాయిల్ (అ.స)ను తనకు ప్రాణ త్యాగం రూపంలో సమర్పించాలని అల్లావ్హ్ ఆదేశించారు. ఇదే విషయాన్ని తన కుమారుడికి చెప్పగా అల్లాహ్ కోసం ప్రాణ త్యాగానికైన సిద్ధమని చెప్తాడని కుమారున్ని వెంటబట్టుకొని జన సంచారం లేని అటవీ ప్రాంతం తీసుకెళ్లి కుమారున్ని బోర్లా పడుకోబెట్టి తాను తెచ్చిన తాళ్లతో కాళ్లు, చేతులు కట్టేసి ఇస్మాయిల్ (అ.స) మెడపై కత్తి పెట్టి జుబాహ్ కు ఇబ్రహీం (అ.స) కు సిద్ధపడగా ఆయన త్యాగం త్యాగానికి మెచ్చిన అల్లాహ్ ప్రాణ త్యాగానికి బదులుగా ఓ జీవనాన్ని



బలి ఇవ్వాలని జిబ్రాయిల్ అనే దూత ద్వారా కోరుతాడని, అప్పటినుండి బక్రీద్ పండుగ రోజు ఖుర్బానీ గా ఇవ్వడం ముస్లింలకు ఆనవాయితీగా మారిందని.. పండుగ రోజు ఖుర్బానీ గా ఇచ్చే మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగం పేదలకు, రెండవ భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనాయితిగా వస్తుందని.. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ ఇస్తారని మతపెద్దలు వివరించారు.విశేష సంఖ్యలో ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం పరస్పర ఆలింగలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నమాజ్ అనంతరం వృద్ధులకు, పేదవారికి, చుట్టాలకు, స్నేహితులకు, ఖుర్బానీ ఇచ్చి మాంసం పంచుకున్నారు. పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లింలు తమ విందు, వంటకాలను హిందూ సోదరులకు అందించి పరమత సహనం చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**– బక్రీద్ వేళ ముస్లిం సంఘాల వినూత్న డిమాండ్**

రాజన్న సిరిసిల్ల, మే 28: (నేటినిజం ప్రతినిధి): బక్రీద్ పండుగ సందర్భంగా సిరిసిల్లలో ముస్లిం సంఘాలు వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. దేశంలో ఆవు అంశంపై కొనసాగుతున్న రాజకీయ, మత వివాదాలకు ముగింపు పలకాలంటే ఆవును అధికారికంగా జాతీయ జంతువుగా ప్రకటించాలని సిరిసిల్ల ఇంతిజామి మసీదు కమిటీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సంఘాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని రాజకీయ, మతతత్వ శక్తులు కావాలనే ఆవు అంశాన్ని ఉపయోగించి దేశంలో ఉద్రిక్తతలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఆవుకు జాతీయ జంతువు హోదా కల్పిస్తే దానిని కొనుగోలు చేయడం, అమ్మడం లేదా వధించడం చట్టరీత్యా నేరంగా మారుతుందని పేర్కొన్నారు.దీంతో ఆవు అంశంపై రాజకీయ లేదా మత పరమైన లబ్ధి పొందే అవకాశాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తమ మత పెద్దలు ఆవును వధించకూడదని సూచించారని కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. అష్టకష్టాలు పడుతున్న రైతాంగం : ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్, మే 28:కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపిస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్యమే ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రాలలో రైతులు పడుతున్న ఇబ్బందులు, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిన వైనంపై ఆమె గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కుకునూరు చౌరస్తా వద్ద రైతు పక్షాన నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు కోతలు కోసి ధాన్యం తెచ్చి నెలన్నరకు పైగా అవుతుందని, ఇప్పటికీ గింజ కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. తూకం వేసిన ధాన్యం కూడా తరలించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, వాహనాలు రావడం లేదంటూ ధాన్యం బస్తాలను కేంద్రాలలోనే నిలువ చేస్తున్నారని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని దొంగల రాజ్యం వచ్చిందని, ఒక రోజు దొంగ అయితే పట్టుకోవచ్చని కానీ తాము రోజు దొంగలపాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనకపోతే తాము బ్యాంకు రుణాలు కానీ, ఇంటి బిల్లులు గాని, ప్రభుత్వ సంబంధించిన ఏ బిల్లులు కూడా తాము చెల్లించబోమని అన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నారని, తాము మూడు పంటలకు ఇస్తామని, రెండు లక్షల ఏకకాల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచిందన్నారు. ధాన్యం కొనుగోళ్లను తప్పించుకునేందుకు హామాలీలు లేరని, లారీలు రావడంలేదని, రైస్ మిల్లలు ధాన్యం తీసుకోవడం లేదని చిన్నచిన్న కారణాలు చెబుతున్నారని ఆరోపించారు.

ధాన్యం కొనుగోలు చేసే ముందు సాధారణ ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.




పలమనేరు
సృజనసాహితీ పురస్కారం-2025
ప్రదానోత్సవ సభ

పురస్కార గ్రహీత:
కవియాకూబ్
ప్రముఖ కవి, కవిసంగమం నిర్వాహకులు

వేదిక:
పలమనేరు కళా మందిరం,
పలమనేరు, చిత్తూరు జిల్లా

తేదీ, సమయం:
7 జూన్ 2026 (ఆదివారం)
ఉ. 10 గంటలకు.

అధ్యక్షత:
జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి

వక్తలు:
-యాకూబ్ సాహిత్య ప్రస్థానం:
డా. సీతారాం
-యాకూబ్ సాహిత్య వ్యక్తిత్వం:
పల్లిపట్టు నాగరాజు
కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత

సభ నిర్వహణ:
- పలమనేరు బాలాజి
& పి.తులసీనాథం నాయుడు

- పలమనేరు రచయితల సంఘం,
చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య,
తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి,
పలమనేరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.